PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

# ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 213 | విజయవాడ, శుక్రవారం 8 మార్చి 2024 | 8+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 8 March 2024 | Rs

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ 4 శాతం పెంపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం (డిఎ) 4 శాతం పెరిగింది. దీంతో ఇప్పటివరకు ఉన్న 46 శాతం డిఎ 50 శాతానికి చేరుతుందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. ఈ పెంపుదల ఈ ఏడాది జనవరి 1 నుంచే అమల్లోకి వస్తుందన్నారు. తాజా నిర్ణయంతో దాదాపు కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారని ఆయన తెలిపారు.

## సజీవంగా బయటకు వస్తాననుకోలేదు!

జైలు నుంచి విడుదలైన సాయిబాబా

- జైలు నుంచి విడుదల అనంతరం ప్రొఫెసర్ సాయిబాబా
- దారుణ పరిస్థితులు ఎదుర్కొన్నట్లు వెల్లడి

7

# ఎస్‌బిఐ కోర్టు ధిక్కారం

### గడువు ముగిసినా..ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించని జాతీయ బ్యాంకు

- దురుద్దేశపూరిత చర్యగా పేర్కొన్న ఎడిఆర్,కామన్‌కాజ్
- సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు

**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల బాండ్ల అమ్మకపు వివరాలను వెల్లడించడంలో విఫలమైన భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బిఐ)పై గురువారం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఎడిఆర్) సంస్థ తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిని సత్వరమే విచారణకు చేపట్టాలని కోరారు. 2019 ఏప్రిల్ నుండి విక్రయించిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీ లోగా ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలంటూ సుప్రీంకోర్టు ఎస్‌బిఐని ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే గడువు ముగిసినప్పటికీ ఎస్‌బిఐ ఆ వివరాలు అందజేయలేదు.

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించేందుకు జూన్ 30వ తేదీ వరకూ గడువు ఇవ్వాలని ఎస్‌బిఐ చైర్మెన్ దినేష్ కుమార్ ఖేరా సుప్రీంకోర్టును అభ్యర్థించారు. ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారం, పత్రాలు దేశంలోని వివిధ ఎస్‌బిఐ శాఖలలో ఉన్నాయని, వీటన్నింటినీ డీకోడింగ్ చేయడం కష్టమైన పని అని, కొంత సమయం అవసరమవుతుందని తెలిపారు. తొమ్మిది పేజీలతో కూడిన ఎస్‌బిఐ దరఖాస్తుపై వచ్చే ఈ నెల 11న సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐ దరఖాస్తుతో పాటే మిగతా 7లో

### కోర్టు ఆదేశాలను ఎస్‌బిఐ పాటించాల్సిందే

- నిరసనలకు సిపిఎం పొలిట్‌బ్యూరో పిలుపు

7

## ఎలక్టోరల్ బాండ్లపై కాంగ్రెస్ నిరసన

- ఎస్‌బిఐ ఎదుట షర్మిల బైఠాయింపు
- పదేళ్లుగా ప్రజలను మోసం చేసిన బిజెపి, టిడిపి వైసిపి

2

## మాది మహిళా పక్షపాత ప్రభుత్వం

### చేయూత నిధుల విడుదలలో సిఎం జగన్

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

తమది మహిళా పక్షపాత ప్రభుత్వం కనుకనే మహిళా సాధికారత దిశగా ప్రతి అడుగూ వేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం నాడు మహిళలకు ఒక సెంటు స్థలం ఇవ్వలేదని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో సొంత ఇళ్లులేని పేద మహిళలకు రాష్ట్రంలో 31 లక్షల ఇంటి స్థలాలు, 22 లక్షల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. అనకాపల్లి జిల్లా పిసినికాడలో వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత నిధులను బటన్ నొక్కి సిఎం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. నామినేటెడ్ పోస్టులు, పనుల్లో మహిళలకు 50 శాతం కేటాయించేలా తమ ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకొచ్చిందన్నారు. మహిళలకు క్రమం తప్పకుండా ప్రభుత్వం సాయం చేస్తూ మల్టీనేషనల్ కంపెనీల తోడ్పాటు అందిస్తోందన్నారు. బ్యాంకు రుణాలు ఇప్పించడంతో కిరాణా వ్యాపారాలు, వ్యవసాయోత్పత్తులు, ఆహారోత్పత్తులు, వస్త్ర వ్యాపారాలు చేసుకుంటూ వారికాళ్లపై వారు నిలబడుతూ ఇంటిని నడుపుతున్నారని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. 99.83 శాతం రుణ రికవరీతో పొదుపు సంఘాలు దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నాయని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు బిసిలు గుర్తుకొస్తారని, 2014లో బాబు, పవన్ కలిసి బిసిలకు ఇచ్చిన 143 హామీల్లో చేసింది సున్నా అని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో ఎన్ని అబద్ధాలు చెప్పినా, మోసాలు చేసినా, ఎవరు మాటపై నిలబడతారు ? ఎవరు మోసం చేస్తారు? అనేది గుర్తించి ప్రజలు ఆశీర్వదించాలన్నారు. 'చంద్రబాబు, మిగతా 6లో

బటన్ నొక్కి చేయూత నిధులను విడుదల చేస్తున్న సిఎం

నిరుద్యోగం, నిర్వాసితం, భూసమస్యపై

## 9న ఆదివాసీ జనరక్షణ దీక్ష

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు
- ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న మోడీకి జగన్, చంద్రబాబు, పవన్ మద్దతు
- కాళేశ్వరం కంటే పోలవరం పెద్ద కుంభకోణం

6

# పొత్తు ఖరారు ?

- ఎన్‌డిఎ కూటమిలోకి టిడిపి!
- అమిత్‌షా, నడ్డాతో చంద్రబాబు, పవన్ భేటీ
- లోక్‌సభ స్థానాలపై ఏకాభిప్రాయం
- అసెంబ్లీ స్థానాలపై కొనసాగుతున్న చర్చ
- నేడు అధికారిక ప్రకటన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు దాదాపుగా ఖరారైనట్లు తెలిసింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాతో గురువారం రాత్రి తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లు జరిపిన చర్చల్లో ఈ మేరకు సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. మరికొంత కసరత్తు తరువాత శుక్రవారం పొత్తులపై అధికారికంగా ప్రకటించ నున్నారని తెలిసింది. దీంతో ఎన్‌డిఎ కూటమిలోకి టిడిపి మరోసారి చేరినట్లైంది. జనసేన ఇప్పటికే ఈ కూటమిలో ఉన్న సంగతి తెలిసిందే. అంతకుముందు టిడిపి అధినేత చంద్రబాబు, ఎంపి కె.రామ్మోహన్ నాయుడు రాత్రి 10:19 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసానికి చేరుకున్నారు. ఆ తరువాత జనసేన అధినేత పవన్ కల్యాణ్, పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఎంపి బాలశౌరి రాత్రి 10:36 గంటలకు అమిత్ షా నివాసానికి వెళ్లారు. సుదీర్ఘంగా సీట్ల పంపకాలపై చర్చించారు. బిజెపి ఆరు లోక్‌సభ, 15 అసెంబ్లీ స్థానాలు డిమాండ్ చేయగా, ఐదు లోక్‌సభ, 11 అసెంబ్లీ స్థానాలు ఇచ్చేందుకు టిడిపి అంగీకరించినట్లు సమాచారం. సుదీర్ఘ చర్చ తరువాత బిజెపి పోటీ చేసే లోక్‌సభ స్థానాల విషయమై ఏకాభిప్రాయం వ్యక్తమైనట్లు తెలిసింది.

## కాశ్మీర్‌లో మోడీకి నిరసనల సెగ

- ప్రధాని తొలి పర్యటనలో గళమెత్తిన జనం
- లధక్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనంటూ భారీ నిరసన

3

అతి పెద్ద ప్రాపర్టీ షో

CREDAI HYDERABAD




8/9/10 MARCH 2024

HITEX, HYD.

TRANSPARENT. TRUSTWORTHY. TRANSFORMING.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం & విద్యా శాఖ మంత్రి

శ్రీ మల్లు భట్టి విక్రమార్క
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక & విద్యుత్ శాఖ మంత్రి

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ & హౌసింగ్ మంత్రి, సమాచార మంత్రి

ప్రారంభోత్సవం 10:00 am, 8th March'24.

Title Sponsor: APARNA Lead the future

Powered by: VASAVI GROUP You dream. We deliver.

Palladium Plus Sponsor: 360 LIFE ULTRA-LUXURY HIGH RISE

Palladium Sponsor: HONER HOMES

Platinum Plus Sponsors: MY HOME GROUP, TERMINUS FINISH STRONG

Platinum Sponsors: SMR HOLDINGS Fulfilling Dreams Since 1993, Janapriya UPSCALE, Vertex LIVING MODERNISED Since 1994, indis, RAJAPUSHPA PROPERTIES PVT. LTD Shaping Innovations, PrimarK, RAMKY ESTATES, Hallmark, SUMADHURA, CYBERCITY, AURO REALTY, ASBL, urbanrise, NAMISHREE, GREENMARK DEVELOPERS

Diamond Sponsors: OORJITA, RV NIRMAAN PRIVATE LIMITED, JAIN CONSTRUCTIONS, VEEKAY, SATTVA, WESTERN CONSTRUCTIONS WINDSOR PARK LLP, sunshine developers

/credaihyderabad

'పర్స' శతజయంతి సందర్భంగా

## 9, 10న ఏలూరులో రాష్ట్రస్థాయి సెమినార్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పర్స సత్యనారాయణ శతజయంతి సందర్భంగా ఏలూరులో శనివారం, ఆదివారం రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు సిఐటియు ఏలూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'రాష్ట్ర కార్మికోద్యమం-సిఐటియు పాత్ర, లౌకిక రాజ్యాంగం-మతోన్మాద ప్రమాదం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-కార్మికవర్గ కర్తవ్యం' అనే అంశాలపై సెమినార్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌కు ముఖ్యవక్తలుగా కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మంతెన సీతారాం పాల్గొంటారన్నారు. పర్స సత్యనారాయణ శత జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సెమినార్లు నిర్వహిస్తున్నామని, ఏలూరులో జరిగే సెమినార్‌లో ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధి కాంక్షించేలా మేనిఫెస్టో

- పరిశ్రమల సమాఖ్య అభ్యర్థన

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

రాష్ట్రంలో పరిశ్రమలు, వ్యాపార సంస్థల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల మేనిఫెస్టోల్లో వివిధ అంశాలను రాజకీయ పార్టీలు పొందుపర్చాలని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల సమాఖ్య (ఎపి ఛాంబర్స్) కోరింది. ప్రధాన రంగాల అభివృద్ధిని కేంద్రీకరించటానికి ప్రత్యేక పారిశ్రామిక విధానాలను ప్రకటించాలని, ప్రత్యేక బడ్జెట్‌ను కూడా కేటాయించాలని ఎపి ఛాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీటితోపాటు విద్యుత్ రేట్లను తగ్గించటం, ఐదేళ్ల కనిష్ట కాల వ్యవధికి రేట్లను నిర్ణయించటం, ఎపిఐఐసి ద్వారా పరిశ్రమలకు భూముల కేటాయింపు, పర్యాటక, హాస్పిటాలిటీ రంగాలకు పరిశ్రమ హోదా కల్పించటం, తదితర అంశాలను మేనిఫెస్టోల్లో పెట్టాలని అభ్యర్థించారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాలను ఎలక్ట్రానిక్ హబ్‌లుగా అభివృద్ధి చేయటం, రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక కారిడార్‌లకు, ఓడరేవులకు నిరంతర రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేయటం, మహిళల సాధికారత కోసం అన్ని జిల్లాల్లో ప్రత్యేక మహిళా పారిశ్రామికవేత్తల పార్కుల ఏర్పాటు, ఇతర అంశాలను రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోల్లో పొందుపరచాలని అన్నారు.

## మహిళలను మహాశక్తులుగా మారుస్తాం : చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళలను మహాశక్తులుగా మార్చేందుకు మహాశక్తి పథకాన్ని ప్రకటించామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి తల్లి, చెల్లి, ప్రతి ఇల్లు బాగుంటేనే నిజమైన మహిళా సాధికారత అని, ఆ దిశగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.

## సీమను రక్షించాలి : పవన్‌కల్యాణ్

- జనసేనలో చేరిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కొంతమంది వ్యక్తులు, కుటుంబాల చేతుల్లో రాయలసీమ నలిగిపోతోందని, ఎర్రచందనం స్మగ్లర్లు, శ్రీవారి సొత్తు కాజేసేవాళ్లు నాయకులుగా చెలామణి అవుతున్నారని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం జనసేనలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన అనంతరం పవన్ మాట్లాడారు. అన్యాయంపై పోరాటం చేస్తే సీమలో లక్షల మంది కలిసి వస్తారన్నారు. సంగాలి ప్రీతి తల్లి ఘటనే దీనికి ఉదాహరణని తెలిపారు. ఆరణి శ్రీనివాస్ ప్రజారాజ్యంలో ఉన్నప్పటి నుంచి తెలుసని, అప్పట్లో కలిసి వచ్చారని తెలిపారు. పింక్ డైమండ్‌పై రమణ దీక్షితులు ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని అన్నారు. తనకు ఉచిత సలహాలు ఇచ్చిన ముద్రగడ, హరిరామజోగయ్య కుటుంబం వైసిపిలోకి వెళ్లిందని, ఒక పథకం ప్రకారం జనసేనను దెబ్బతీసేందుకు చేసిన కుట్ర అని తేలిపోయిందని అన్నారు. జనసేనలో చేరిన వారిలో వైసిపి నాయకులు ఆరణి శివకుమార్, బాలాజీ, శ్రీకాంత్, పూర్ణ, రఘురామ్, గణేష్, పవన్, లోకేష్, జగన్, మదన్ తదితరులు ఉన్నారు.

## అవనిగడ్డకు సింహాద్రి రమేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయ కర్తగ సింహాద్రి రమేష్‌ను నియమించారు. అలాగే మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయ కర్తగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌ను నియమించారు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

# విజ్ఞాన కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు

## పద్మావతి మహిళా వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి)

విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా విలసిల్లాలని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పద్మావతి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. విద్యావంతులైన మహిళలను సమాజానికి అందిస్తున్న విశ్వవిద్యాలయాన్ని ప్రత్యేకంగా అభినందించారు. డిగ్రీ పట్టాలు పొందిన విద్యార్థులు దేశసేవలో భాగస్వాములు కావాలని కోరారు. తిరుపతిలోని ఇందిరా ప్రియదర్శిని కళాక్షేత్రంలో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ 21వ స్నాతకోత్సవం వేడుక గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఇస్రో శాస్త్రవేత్త మంగళమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ నేపథ్య గాయని పి.సుశీలకు గౌరవ పురస్కారాన్ని అందజేశారు.

గవర్నర్ ప్రసంగిస్తూ.. పద్మావతి విశ్వవిద్యాలయం ద్వారా నాలుగు దశాబ్దాలుగా మహిళలు ఆర్థికంగా గణనీయమైన పురోగతిని సాధించి, సమాజానికి దోహదపడుతున్నారని అన్నారు. లింగ సమానత్వం అనేది స్థిరమైన అభివృద్ధిలో ముడిపడి ఉందన్నారు. మంగళ మణి మాట్లాడుతూ.. తాను ఇస్రో శాస్త్రవేత్తగా చారిత్రాత్మకమైన అంటార్కిటిక్ ఎక్స్పెడిషన్ కొరకు 400 రోజులు చేసిన ప్రయాణంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొన్నానని చెప్పారు. వైస్ ఛాన్సలర్ డి.భారతి మాట్లాడుతూ.. పద్మావతి మహిళా వర్సిటీకి న్యాక్ ఎ గ్రేడ్ లభించిందన్నారు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ సైన్సెస్‌లో అర్హత సాధించిన 34 మందికి, సోషల్ సైన్సెస్, హ్యూమనిటీస్, మేనేజ్‌మెంట్ పిహెచ్‌డి చేసిన 29 మందికి గవర్నర్ చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. స్కూల్ ఆఫ్ సైన్సెస్, ఇంజినీరింగ్, టెక్నాలజీ నందు విశేష ప్రతిభ కనబరచిన 36 మంది విద్యార్థినులకు, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్, హ్యూమనిటీస్, మేనేజ్‌మెంట్ నందు ప్రతిభ కనబరచిన 21 మంది విద్యార్థినులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీషా, ఎస్‌పి కష్ణ కాంత్ పటేల్, ఆర్‌డిఒ నిశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న సుశీల

## 'ఉక్కు'ను రక్షించుకుందాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షించుకునేందుకు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1120వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ సిఎంఎం, సిఆర్‌ఎంపి, సిసిడి, ల్యూబ్రికెంట్స్, హైడ్రాలిక్స్ విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడారు. స్టీల్ యాజమాన్యం కుట్రలను కార్మికులు ధీటుగా ఎదుర్కోవాలన్నారు. మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని, అప్పుడే విజయం సాధించగలమని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకుండా, పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరగకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కోరారు.

# సిఎం జగన్‌కు పారిశ్రామిక దృష్టి ఉందా?

- సిఐటియు రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే తరుణంలో సిఎం జగన్ వైజాగ్ విజన్ గురించి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందని సిఐటియు రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్‌ది ఎన్నికల కోసం ఆడుతున్న నాటకమని, నాలుగేళ్లుగా నిద్రపోయారని విమర్శించారు. 2023లో విశాఖలో గ్లోబల్ సమ్మిట్ జరిపి రూ.13 లక్షల కోట్లు ఎంఒయులు చేసినా, ఒక్కటీ ఆచరణకు నోచలేదని అన్నారు. పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయించడానికే వైజాగ్ విజన్ గురించి సిఎం ప్రకటించారని, రుషికొండపై 300 ఎకరాలకుపైగా అదానీ ఐటికి కారుచౌకగా బదలాయించారని, నేటికీ ఆ పనులు మొదలుపెట్టలేదని తెలిపారు. విశాఖ నడిబొడ్డులో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసే షరతుతో 50 కిలోమీటర్ల దూరంలోని భోగాపురంలో విమానాశ్రయం వల్ల జిఎంఆర్ ఒక్కరికే లాభమని, దీనివల్ల ఆర్థికభారం, సమయం వృథా చేయడమేనని పేర్కొన్నారు. ఎపి విభజన చట్టం హామీలైన విశాఖ రైల్వేజోన్ గానీ, మెట్రోరైల్ గురించి సిఎం ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. జగన్ ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో ఒక్క భారీ పరిశ్రమ కూడా రప్పించలేకపోయిందని, రాష్ట్ర పరిశ్రమలకే మణిహారమైన విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడుదామనే దృష్టి ముఖ్యమంత్రికి లేదని తెలిపారు. వైజాగ్ విజన్లో స్టీలు ప్లాంటు గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదని పేర్కొన్నారు. కేంద్రం భారీ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తామని ప్రకటించిందని, మూడేళ్ల నుండి విశాఖ స్టీలును నూరుశాతం అమ్మాలని అనేక విధాలా ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నిరంతరం పోరాటాల వల్ల ఒక్కశాతం వాటాను కూడా నేటి వరకూ విశాఖ స్టీలులో కేంద్రం అమ్మలేకపోయిందని తెలిపారు. షిప్‌యార్డు, బెల్, విశాఖ పోర్టులను ముక్కలు చేసి అమ్మకానికి పెట్టిందని పేర్కొన్నారు. హిందుస్తాన్ పెట్రోలియంను రూ.24,462 కోట్లతో విస్తరణ చేసి రేపోమాపో రిలయన్స్‌కు కేంద్రం కట్టబెట్టడానికి సిద్ధం చేస్తోందని వివరించారు. బిజెపి విధానాల వల్ల భారీ పరిశ్రమలు మూతపడి ఉత్తరాంధ్ర ఎడారిగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రపంచమంతా సముద్రతీర ప్రాంతం అభివృద్ధి చెందుతోందని, ఆంధ్రప్రదేశ్ నేటి వరకూ అభివృద్ధి కాకపోవడానికి కేంద్ర, రాష్ట్ర విధానాలే కారణమని విమర్శించారు.

# అసంతృప్తిగా 'జాయింట్ కౌన్సిల్'

- సిఎస్ ఆధ్వర్యాన సమావేశం
- ఆర్థిక అంశాలపై మాట్లాడొద్దని ముందే సూచన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉద్యోగ సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జరిపిన జాయింట్ కౌన్సిల్ అసంతృప్తిగా ముగిసింది. నాయకులు కోరిన అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఒక్కదానిపై కూడా స్పష్టత ఇవ్వలేదు. కేవలం ఆర్థికేతర అంశాలనే లేవనెత్తాలని సమావేశం ప్రారంభంలోనే జవహర్‌రెడ్డి.. ఉద్యోగ సంఘ నేతలతో చెప్పారు. ఎపి సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం సచివాలయంలో గురువారం జరిగింది. సిఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె ప్రవీణ్ కుమార్, ఎమ్‌టి కృష్ణబాబు, గోపాలకృష్ణ ద్వివేది, ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్ కుమార్, కాంతిలాల్ దండే, ప్రద్యుమ్న, కార్యదర్శులు పి భాస్కర్, కె సత్యనారాయణ, సౌరవ్ గౌర్ పాల్గొన్నారు. 12వ పిఆర్‌సిలో ఐఆర్ 30 శాతం ఇవ్వాలని సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఐఆర్ ఇవ్వబోమని, నేరుగా పిఆర్‌సి ఇస్తామని సిఎస్ వారితో చెప్పారు. సిపిఎస్, పిఆర్‌సి సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, మెడికల్ రియింబర్స్ బకాయిలపై స్పష్టత ఇవ్వలేదు. విద్యాశాఖలో తీసుకొచ్చిన జిఒ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిఎస్‌సి-2024లో అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని కోరారు. 2004 కంటే ముందే ఉద్యోగంలో చేరిన సుమారు 11 వేల మందికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. గత మంత్రివర్గ ఉపసంఘంలో కోరిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌పై స్పష్టత ఇవ్వలేదు. ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని కోరగా, ఎవ్వరికీ పెంచేది లేదని సిఎస్ స్పష్టం చేశారు. తమ సమస్యలను ఎన్నికల కోడ్ వచ్చేలోపు పరిష్కరించాలని నేతలు కోరారు. స్టాఫ్ కౌన్సిల్‌లో చర్చలు అసంతృప్తిగా జరిగాయని సమావేశం అనంతరం నాయకులు అన్నారు. ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్లపై ప్రభుత్వం దేనిలోనూ స్పష్టత ఇవ్వలేదన్నారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సిఇఒ బాలాజీ, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారు చంద్రశేఖర్ రెడ్డి, ఎపి ఎన్‌జిఒ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవి శివారెడ్డి, చౌదరి పురుషోత్తమ నాయుడు, ఎపి అమరావతి జెఎసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్‌టియు అధ్యక్షులు సాయి శ్రీనివాస్, ఎపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, కె చిరంజీవి, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు, ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె సూర్యనారాయణ, ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల కేంద్రం సంఘం అధ్యక్షులు ఎల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలం జిఒ అమలు చేయాల్సిందే..

- 11న కలెక్టర్లకు వినతులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఒను తక్షణమే అమలు చేయాలని కోరుతూ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఈ నెల 11న వినతిపత్రాలు అందజేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర కార్యవర్గం తెలిపింది. ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విశాఖలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఇటీవల కాలంలో మీడియాలో పనిచేస్తున్నవారు ఆత్మహత్యలకు పాల్పడడంపై సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలో జర్నలిస్టులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి హెచ్చరించింది. ఆత్మహత్యలు, వృత్తిలో చోటుచేసుకుంటున్న పెడధోరణులు, పెరిగిన వ్యాపార సంస్కృతి, వాటి ప్రభావం, మీడియాలో వస్తున్న మార్పులన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా 'జర్నలిజాన్ని కాపాడండి - జర్నలిస్టును రక్షించండి' పేరిట రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. రాజకీయ పక్షాలు జర్నలిస్టుల పట్ల సంయమనంతో వ్యవహరించాలని కోరింది. ప్రస్తుత పరిస్థితుల్లో మీడియా రంగ స్థితిగతులను అధ్యయనం చేసి ఆ రంగం సజావుగా నిలబడేందుకు తగిన తోడ్పాటు ఇచ్చేందుకు మీడియా కమిషన్‌ను నియమించాలని విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యవర్గ సమావేశ ప్రారంభానికి అతిథిగా ఎయు విసి పివిజిడి ప్రసాద్‌రెడ్డి హాజరై ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రగతిని వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా జర్నలిస్టులు ఒ.శాంతి, షేక్ మున్నీలకు ఆయన శాలువా కప్పి సత్కరించారు.

గిరిజన సంక్షేమశాఖ ఎమ్‌డి రవీంద్రకు వినతి పత్రం ఇస్తున్న మాల్యాద్రి, అశోక్, క్రాంతి తదితరులు

## ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

- గిరిజన సంక్షేమశాఖ ఎమ్‌డికి కెవిపిఎస్,ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియా ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం సబ్‌ప్లాను నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, ఐటిడిఎ పరిధిలో గ్రూపు 1, 2, డిఎస్‌సి, ఆర్‌ఆర్‌బి కోసం సిద్ధమవుతున్న యువతకు స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయాలని కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ మేరకు గిరిజన సంక్షేమశాఖ మేనేజింగ్ డైరెక్టరు రవీంద్రను కలిసి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఎమ్‌డిని కలిసిన వారిలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి క్రాంతికుమార్, నాయకులు ఎం రాజేష్ ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐదో షెడ్యూల్డ్ ఏరియాలో 534 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం వల్ల ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగు తుందని పేర్కొన్నారు. చివరకు 38 పోస్టులు మాత్రమే కేటాయించారని తెలిపారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న జిఒ నెంబరు మూడును సుప్రీంకోర్టు రద్దు చేసిందని, దీని పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పేర్కొన్నారు. అలాగే బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా పోటీ పరిక్షల శిక్షణ కోసం ఐటిడిఎలకు రూ.పది లక్షలు కేటాయించిన జిఒను ఎమ్‌డి రవీంద్రకుమార్ నాయకులకు అందజేశారు. అలాగే మన్యం బంద్‌కు కెవిపిఎస్ మద్దతు తెలిపింది.

గుడిసెలు వేసుకుంటున్న పేదలు

## భూ స్వాధీన పోరాటం

- హిందూపురంలో గుడిసెలు వేసుకున్న పేదలు

ప్రజాశక్తి - హిందూపురం (సత్యసాయి జిల్లా)

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో ఇళ్లు లేని వందలాది మంది నిరుపేదలు గురువారం భూ స్వాధీన పోరాటం నిర్వహించారు. కొట్నూరు గ్రామ సర్వే నంబర్ 21- 3, 4, 5, 6 పరిధిలోని 8.92 ఎకరాల ప్రభుత్వ భూమిని చదును చేసి గుడిసెలు వేసుకున్నారు. అడ్డుకోవడానికి వచ్చిన రెవెన్యూ అధికారులు, పోలీసులను పేదలు నిలదీశారు. తమకు సొంత ఇళ్లు లేవని, ఇళ్ల స్థలాలను కేటాయించాలని తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తాము గుడిసెలు వేసుకున్న ప్రాంతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చేంత వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని హెచ్చరించారు. దీంతో చేసేది లేక అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ఈ కార్యక్రమం చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్దన్న మాట్లాడుతూ.. పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతంలో వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు సిపిఎం మద్దతుగా నిలిచి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హిందూపురం పట్టణ కమిటీ సభ్యులు బాబావలి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జ్యోతమ్మ, జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ అధ్యక్షులు నసీం తాజ్, లక్ష్మీదేవి, సరస్వతి, పేదలు పాల్గొన్నారు.

గంధం చంద్రుడుకు వినతి పత్రం అందజేస్తున్న కె ఉమామహేశ్వరరావు తదితరులు

## క్లాప్ డ్రైవర్లకు వేతనాలు పెంచుతాం

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడు హామీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో పనిచేస్తోన్న క్లాప్ డ్రైవర్లకు వేతనాల పెంపు, సమ్మెకాలానికి సంబంధించి వేతనాలు, డ్రైవర్లకు నిబంధనల ప్రకారం సెలవులు మంజూరు, తదితర సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడు హామీ ఇచ్చారని మున్సిపల్ వర్కర్స్ - ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు వెల్లడించారు. క్లాప్ డ్రైవర్ల సమస్యలపై చర్చించి, తగు చర్యలు తీసుకునేందుకు గురువారం విజయవాడలోని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో ఆ సంస్థ ఎమ్‌డి గంధం చంద్రుడు సమక్షంలో క్లాప్ ఆటో కాంట్రాక్టర్లు, కార్మిక సంఘాల మధ్య చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. మున్సిపాల్టీల్లో చెత్త తరలించే వాహన డ్రైవర్లకు జిఒ 36 ప్రకారం రూ.24,500 వేతనంగా చెల్లించాలని ప్రతిపాదించారు. దీనిపై గంధం చంద్రుడు స్పందిస్తూ.. మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మితో చర్చించి, వేతనాల పెంపుపై తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే 16 రోజుల సమ్మె కాలపు వేతనాలను కూడా చెల్లించాలని కోరగా.. కాంట్రాక్ట్ ఏజెన్సీ స్పందించిందని తెలిపారు. దీంతోపాటు డ్రైవర్లకు చట్టబద్ధమైన సెలవులు అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేస్తామని గంధం చంద్రుడు తెలిపినట్లు ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ చర్చల్లో ఫెడరేషన్ నాయకులు పి వెంకట్ రెడ్డి, ఎ జాన్‌బాబు, అనిల్, సురేష్, రాజు, గణేష్, కె శ్రీనివాసరావు, టిఎన్‌టియుసి నాయకులు శ్యాము, ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## ఐక్యరాజ్య సమితి మహిళా సదస్సుకు రాష్ట్ర మహిళలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యులు కె జయశ్రీరెడ్డి, మహిళా శిశు సంక్షేమశాఖ సలహాదారు నారమల్లి పద్మజకు ఆహ్వానం అందింది. యుఎన్‌ఒ ప్రధాన కార్యాలయంలో జరిగే ఈ సదస్సులో రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం జరుగుతున్న కృషి వివరిస్తామని వారు తెలిపారు. ఈ నెల 11 నుంచి 22 వరకూ యుఎన్‌ఒ మహిళా విభాగం విస్తృతస్థాయి సదస్సును నిర్వహించనుంది. కమిషన్ ఆన్ స్టేటస్ ఆఫ్ ఉమెన్ మీద జరిగే ఈ 68వ సదస్సులో ప్రభుత్వాల నుంచి, ఎన్‌జిఒల నుంచి పెద్దయెత్తున ప్రతినిధులు హాజరుకానున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆకాంక్షించారు. ఎపి జెఎసి అమరావతి మహిళా విభాగం ఆధ్వర్యాన గురువారం విజయవాడలోని సబ్‌కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాసిరెడ్డి పద్మ పాల్గొని మాట్లాడారు. మహిళా ఉద్యోగులు ఓ వైపు కుటుంబాన్ని సమర్థవంతంగా నిర్వహించుకుంటూ, మరోవైపు ఉద్యోగ బాధ్యతల్ని కూడా మరింత బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా అంశాల్లో వారికి ప్రాధాన్యత ఇస్తోందని, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డైరెక్టరు విజయ్ కృష్ణన్, ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అందర్నీ రెగ్యులరైజ్ చేయాలి

- యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ కోరింది. వైద్యారోగ్యశాఖలో కాంట్రాక్టు పారా మెడికల్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జగన్‌మోహన్‌రావు, తాళ్ళూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జివి రమణ గురువారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. చిన్న చిన్న కారణలతో మొదటి విడతగా ఇచ్చిన జాబితాల్లో లేనివారిని కూడా సత్వరమే రెగ్యులరైజ్ చేస్తూ ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని 2001 నుంచి 23 ఏళ్లుగా అలుపెరగని పోరాటాలు నిర్వహించారన్నారు. గత ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు మిగిలిన వారిని రెగ్యులరైజ్ చేయాలని, ఈలోపు 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## తెలంగాణాలో 15 నుంచి ఒంటిపూట బడులు

- పది విద్యార్థులకు యథావిధిగా ప్రత్యేక తరగతులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్యాల్లోని అన్ని పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ క్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు జరుగుతాయని తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తారని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు యథావిధిగా ప్రత్యేక తరగతులను నిర్వహించాలని స్పష్టం చేశారు. పదో తరగతి పరీక్షా కేంద్రాలుండే బడుల్లో మాత్రం మధ్యాహ్న ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఏప్రిల్ 23వ తేదీ పాఠశాలలకు చివరి పనిదినమని పేర్కొన్నారు. రాష్ట్రంలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ఈ నెల 18 నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకు జరుగుతాయని, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి సెలవులు ఉంటాయని తెలిపారు.

## సింహాల్లా పోరాడితేనే ప్రత్యేక హోదా

- పదేళ్లుగా ప్రజలను మోసం చేసిన వైసిపి, టిడిపి, బిజెపి
- కన్నీటి పర్యంతమైన వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

సింహాల్లా పోరాడితేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమవుతుందని, ప్రత్యేక హోదాపై ప్రజలను బిజెపి, వైసిపి, టిడిపి పదేళ్లుగా మోసం చేశాయని ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఎపి కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన 'న్యాయ సాధన ప్రతిజ్ఞ' కార్యక్రమాన్ని గురువారం మంగళగిరి సమీపంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ షర్మిల రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనే లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని తలచుకుంటూ... అదే సమయంలో వైసిపి సోషల్ మీడియాలో తనపై చేస్తున్న దుర్మార్గమైన వ్యక్తిగత దూషణలతో వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రచారాన్ని గుర్తుచేస్తూ... కన్నీటి పర్యంతమయ్యారు. హోదా వచ్చుంటే ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 లక్షల కోట్లు వచ్చేవని తెలిపారు. చంద్రబాబుకు రాష్ట్రాభివృద్ధిపై ధ్యాస లేదని, రక్తం పంచుకుపుట్టిన జగన్ అన్నకు కూడా అభివృద్ధిపై ధ్యాస లేదని ఆమె పేర్కొన్నారు. 'బిజెపికి రాష్ట్రంలో ఒక్క ఎంపి గానీ, ఎమ్మెల్యే గానీ లేకుండానే రాష్ట్రాన్ని ఏలుతోంది. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని చంద్రబాబు, జగన్ తాకట్టుపెట్టారు. చంద్రబాబు అధికారంలో ఉన్నా, జగన్ అధికారంలో ఉన్నా.. రాష్ట్రంలో బిజెపి అధికారంలో ఉన్నట్లే' అని షర్మిల పేర్కొన్నారు.

### ఎలక్టోరల్ బాండ్స్‌పై నిరసన

ఎలక్టోరల్ బాండ్స్ విధానం పూర్తి అక్రమమైనదని, సుప్రీంకోర్టు ఆదేశానుసారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెంటనే బయటపెట్టాలని ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ అంశంపై ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు విజయవాడలోని గాంధీనగర్ ఎస్‌బిఐ ఎదుట కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. బిజెపి లబ్ధి కోసమే ఎలక్టోరల్ బాండ్స్‌ను ప్రవేశపెట్టారని, ఇది బిజెపి క్విడ్ ప్రోకో అని అన్నారు. ఎస్‌బిఐ పూర్తిగా మోడీ బ్యాంకుగా మారిపోయి బాండ్స్ వివరాలను గోప్యంగా ఉంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్‌బిఐ వెంటనే వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

మిథున్‌రెడ్డికి కుటుంబ సభ్యులను పరిచయం చేస్తున్న ముద్రగడ పద్మనాభం

## ముద్రగడతో మిథున్‌రెడ్డి భేటీ

- వైసిపిలోకి ఆహ్వానించిన ఎంపి

ప్రజాశక్తి - కిర్లంపూడి(కాకినాడ జిల్లా)

మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంతో వైసిపి ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి గురువారం భేటీ అయ్యారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని ముద్రగడ ఇంటికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వైసిపిలోకి రావాలని పద్మనాభంను కోరారు. అనంతరం మిథున్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ముద్రగడను వైసిపిలోకి ఆహ్వానించామని తెలిపారు. త్వరలోనే ఆయన మంచి నిర్ణయాన్ని ప్రకటిస్తారని భావిస్తున్నట్టు తెలిపారు. ముద్రగడ గుర్తింపు ఉన్న నాయకుడని, ఆఫర్ల కోసం పార్టీలో చేరే వ్యక్తి కాదని, స్వతహాగా ఆయనే పార్టీలో చేరుతారన్నారు. పెద్దలను గౌరవించడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తెలుసని, ముద్రగడ పార్టీలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. అయితే, ముద్రగడ తన నిర్ణయాన్ని ఇంకా ప్రకటించలేదు. ముద్రగడను కలిసిన వారిలో కాకినాడ ఎంపి వంగా గీత, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మాజీ మంత్రి తోట నరసింహం తదితరులు ఉన్నారు.

## మహిళల రక్షణకు పటిష్ట చర్యలు

- డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళల రక్షణకు పోలీస్‌శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, దానిలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టి క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేస్తోందని డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మహిళలపై జరిగే నేరాల ఫిర్యాదుల కోసం దిశ పోలీస్ స్టేషన్లు, వేధింపుల నుంచి రక్షణ కోసం దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబర్చిన మహిళా సిబ్బందికి గురువారం మంగళగిరిలోని డిజిపి ప్రధాన కార్యాలయంలో ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డిఆర్‌డిఒ, ఇస్రో వంటి కీలక రంగాల్లోనూ ప్రాజెక్టు డైరెక్టర్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ మహిళలు తమ సత్తా చాటుతున్నారని ఆయన కితాబిచ్చారు. రాజకీయాల్లోనూ మహిళలు అనేక కీలక పదవులు అధిరోహిస్తూ, తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారని తెలిపారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో జెఎఒగా విధులు నిర్వర్తిస్తూ, ఇప్పటి వరకు ఆరుసార్లు హిమాలయ పర్వతాన్ని అధిరోహించిన పద్మావతిని ఆయన ప్రత్యేకంగా అభినందించి, రూ.25 వేల నగదు బహుమతిని ప్రకటించారు. త్వరలో ఆమె అధిరోహించబోయే ఎవరెస్టు బేస్ క్యాంప్ కోసం వైద్యపరీక్షలు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శాంతిభద్రతల అదనపు డిజిపి శంకర బాత్ర బగ్చి, సిఐడి అడిషనల్ డిజిపి సంజయ్, డిఐజి రాజకుమారి, టెక్నికల్ సర్వీసెస్ డిజిపి లక్ష్మి, పాల్గొన్నారు.

## టిడిపి-జనసేన ఆధ్వర్యాన 17న చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి - జనసేన ఆధ్వర్యాన ఈ నెల 17న చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. చిలకలూరిపేట సభలో సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి కీలక ప్రకటన చేస్తామన్నారు. మేనిఫెస్టోతోపాటు భవిష్యత్తు కార్యాచరణ తమ పార్టీల అధినేతలు ప్రకటిస్తారని చెప్పారు. తమ పొత్తును విడగొట్టేందుకు వైసిపి అనేక విధాలుగా ప్రయత్నిస్తోందన్నారు. సభకు ఆర్‌టిసి బస్సులు కేటాయించాలని ఎమ్‌డికి లేఖ రాస్తామని, బస్సులు కేటాయించకపోతే న్యాయపరంగా ముందుకు వెళ్తామని చెప్పారు. టిడిపి-జనసేన సోషల్ మీడియా సిబ్బందిని భయపెట్టడానికి పోలీసులు చేసే ఫోన్లకు సమాధానంగా టిడిపి లీగల్ టీమ్‌తో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని, 7306299999 నెంబరుకు ఫోన్ చేస్తే న్యాయ సిబ్బంది కార్యకర్తలకు తగిన సహాయ, సహకారం అందిస్తారని చెప్పారు. బుధవారం రాత్రి జనసేన కార్యాలయంలో సోదాల పేరుతో పోలీసులు వ్యవహరించిన తీరు దిగ్భ్రాంతి కలిగించిందని అన్నారు. బిజెపి కలిసి వస్తే ముందుకు సాగడానికి అభ్యంతరం లేదని అచ్చెన్నాయుడు, బిజెపితో పొత్తు చర్చలు సానుకూలంగా ఉంటాయని భావిస్తున్నామని మనోహర్ చెప్పారు.

## పట్టిసీమ ఉత్సవాల్లో అపశృతి

- విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**పోలవరం:** ఏలూరు జిల్లాలోని పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టిసీమ గ్రామానికి చెందిన పెంటపాటి హర్షకుమార్ (22) పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా విద్యుత్ లైటింగ్ వేస్తున్నారు. ఏటిగట్టుపై విద్యుత్ లైన్లకు 11 కెవి వైర్లకు కనెక్షన్ ఇస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడిన హర్షకుమార్‌ను స్థానికులు పోలీసు వాహనంలో పోలవరం సిహెచ్‌సికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. హర్షకుమార్ అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్‌లో ప్రయివేట్ ఉద్యోగి (డ్రోన్ ఆపరేటర్)గా పని చేస్తున్నారు. సెలవుల కారణంగా ఎలక్ట్రీషియన్ పనికి వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు.

# కాశ్మీర్‌లో మోడీకి నిరసనల సెగ

- ప్రధాని తొలి పర్యటనలో గళమెత్తిన జనం
- లధక్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనంటూ భారీ నిరసన

**లధక్ :** జమ్ముకాశ్మీర్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీకి నిరసన సెగ తగిలింది. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోడీ గురువారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించారు. అయితే లధక్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. లధక్ ప్రాంతంలోని లెహ్‌లో దుకాణాలు, వ్యాపార సంస్థలన్నింటినీ మూసివేశారు. ప్రజా జీవనం పూర్తిగా స్తంభించింది. మరోవైపు ఈ నెల 4న కేంద్ర హోం మంత్రిత్వ శాఖతో జరిపిన చర్చలు విఫలమవడంతో 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తానని పర్యావరణ కార్యకర్త, మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్ ప్రకటించారు. లధక్‌లో రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలును అమలు చేసి, రాష్ట్ర హోదా కల్పించాలన్న తమ డిమాండ్‌ను కేంద్రం తిరస్కరించిందని ఆయన చెప్పారు. లధక్‌లో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన ప్రారంభించాలని వారు నిర్ణయించారని అన్నారు. తమ డిమాండ్‌ను రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని దృష్టికి తెచ్చేందుకు ప్రజలు భారీ ప్రదర్శన చేపట్టారు. మరోవైపు లెహ్ అపెక్స్ బాడీ (ల్యాబ్), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ (కెడిఎ)తో చర్చలు కొనసాగుతున్నాయని కేంద్రం తెలిపింది. అయితే చర్చల్లో ప్రతిష్టంభన కొనసాగుతోందని ల్యాబ్ కో-చైర్మెన్ లక్రుక్ చెప్పారు.

## పర్యాటకులు పెరిగారు : మోడీ

- బిజెపి ప్రచార వేదికను తలపించిన ప్రధాని సభ

రాష్ట్రంలో పర్యాటక రంగం వృద్ధి చెందిందని ప్రధానమంత్రి మోడీ అన్నారు. గత సంవత్సరం రెండు కోట్ల మందికి పైగా ప్రజలు రాష్ట్రాన్ని సందర్శించారని తెలిపారు. తొలి పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ గురువారం నాడు రూ.6400 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగిస్తూ జమ్ముకాశ్మీర్ విజయ గాథ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకొచ్చారు. ఇక్కడి సరస్సుల్లో ఎక్కడ చూసినా 'కమలం' కన్పిస్తోందన్నారు. ప్రజాధనంతో నిర్వహించిన ఈ సభను బిజెపి ఎన్నికల ప్రచారవేదికగా మార్చేశారు. '50 ఏళ్ల కిందట ఏర్పడిన జమ్ముకాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ లోగో కమలం. బిజెపి గుర్తు కూడా అదే. కమలంతో రాష్ట్రానికి గాఢమైన అనుబంధం లేదా?' అని ప్రశ్నించారు. అయితే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించడంపై కానీ, ఈ ఏడాది సెప్టెంబరులోగా ఎన్నికలు నిర్వహించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు విషయాన్ని కానీ ప్రధాని ప్రసంగంలో ప్రస్తావించకపోవడంతో మోడీ సభకు వచ్చిన ప్రజలంతా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇక్కడ ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి కూడా లేదని వాపోయారు. పర్యాటక గొప్పలు చెబుతూ ఇక్కడంతా శాంతియుత వాతావరణం ఉన్నట్లుగా, అభివృద్ధి పరుగులు పెడుతున్నట్లుగా దేశ ప్రజానీకానికి బిజెపి, ప్రధాని మోడీ అసత్యాలు చెబుతున్నారని వారంతా తీవ్ర స్థాయిలో విమర్శించారు.

## అమెరికాది ఆర్థిక ఉగ్రవాదం

- ఆంక్షలపై ఆగ్రహించిన వెనిజులా

**కారకాస్ :** తమ దేశంపై ఆంక్షలను విధించడమే కాకుండా వాటిని పొడిగిస్తూ వస్తున్నారంటూ అమెరికాపై వెనిజులా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. వెనిజులాకు వ్యతిరేకంగా 930కి పైగా చర్యలు తీసుకోవడం ద్వారా అమెరికా ఆర్థిక ఉగ్రవాదానికి పాల్పడుతోందని వెనిజులా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. మాజీ అధ్యక్షుడు బారక్ ఒబామా నేతృత్వంలో 2015లో జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 13692ని పొడిగించాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం నిర్ణయించారు. వెనిజులాలో పరిస్థితికి సంబంధించి మరో ఏడాది పాటు జాతీయ అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ప్రకటించారు. అమెరికాకు అసాధారణమైన ముప్పును వెనిజులా కలిగిస్తోందని అన్నారు. అంతర్జాతీయ చట్టాలకు సంబంధించిన ప్రతి నిబంధనను ఉల్లంఘించి వెనిజులన్లపై ఉధృతంగా సాగిస్తున్న ప్రచారాన్ని సమర్ధించేందుకు ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను ఉపయోగించుకుంటున్నారని వెనిజులా ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించింది. బలవంతపు చర్యలు, దోపిడీ లేదా అగౌరవంపై ఆధారపడని, సమగ్రమైన విదేశాంగ విధానాన్ని రూపొందించే సామర్థ్యం అమెరికాకు లేదని విమర్శించింది. అమెరికా ఏం చేసినా దానితో నిమిత్తం లేకుండా వెనిజులా స్వేచ్ఛాయుతమైన దేశంగా కొనసాగుతుందని పేర్కొంది.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాసు

## కురుపాం నుంచి సిపిఎం పోటీ

- రానున్న ఎన్నికల్లో బిజెపిని తరిమికొడదాం
- ఆ పార్టీకి వంతపాడే టిడిపి, జనసేన, వైసిపిని ఓడిద్దాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తులసీదాస్

ప్రజాశక్తి - కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా)

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం నుంచి సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల బరిలో ఉంటారని, ప్రజలంతా సంపూర్ణంగా మద్దతు ఇచ్చి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ కోరారు. కురుపాంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.అవినాష్ ఆధ్వర్యాన సిపిఎం ఎన్నికల విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో తులసీదాస్ మాట్లాడుతూ, కురుపాం నియోజకవర్గంలో గిరిజన, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన సిపిఎం పోరాడి వారి హక్కులను సాధించిందన్నారు. ఈ నియోజకవర్గంలో పోటీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ నిర్ణయించిందని చెప్పారు. రాష్ట్ర కమిటీ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. మతోన్మాద సిద్ధాంతాలతో కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతోందని తెలిపారు. దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి ఇస్తామన్న ప్రత్యేక హోదా ఊసేలేదన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయడానికి చూస్తోన్న బిజెపికి తొత్తులుగా వైసిపి, టిడిపి, జనసేన వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించి, దానికి వంతపాడే టిడిపి, జనసేనను తరిమికొట్టాలని, నిరంకుశ వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఎన్నో పోరాటాలు చేసిందని చెప్పారు. పోరాటాల పార్టీని గెలిపించుకోవాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ కురుపాంలో సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని, ఈ నెల 10న జరిగే మన్యం బంద్‌తోనే మన ఎన్నికల ప్రచారం ప్రారంభమవ్వాలని తెలిపారు. కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.మన్మధరావు కె.గంగునాయుడు, పాల్గొన్నారు.

లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

## నీలం జూట్ మిల్లు అక్రమ లాకౌట్‌ను ఎత్తివేయాలి : సిఐటియు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం జిల్లా సింగుపురం వద్ద ఉన్న నీలం జూట్ మిల్లు యాజమాన్యం ప్రకటించిన అక్రమ లాకౌట్‌ను తక్షణమే ఎత్తివేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పేకల తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. సిఐటియు, ఐఎఫ్‌టియు ఆధ్వర్యాన నగరంలోని డిప్యూటీ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అక్రమ లాకౌట్ వల్ల పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న 650 కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా యాజమాన్యం తీసుకున్న నిర్ణయం సరైంది కాదన్నారు. వెంటనే పరిశ్రమను తెరచి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరు ఆదేశాలను సైతం యాజమాన్యం లెక్క చేయక సమావేశానికి గైర్హాజరు కావడాన్ని తప్పుబట్టారు. కార్యక్రమంలో నీలం జూట్ మిల్ కార్మిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, నక్క సూరిబాబు, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్ పాల్గొన్నారు.

### రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగోన్నతులతో విభాగాధిపతుల భర్తీ

- ప్రాథమికంగా 199 మంది ఎఎస్‌ఒల గుర్తింపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర సచివాలయంలో సహాయ విభాగాధిపతులకు (ఎఎస్‌ఒ) ఉద్యోగోన్నతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఖాళీగా ఉన్న విభాగాధిపతుల స్థానాలను ఈ ఉద్యోగోన్నతులతో భర్తీ చేయాలని నిర్ణయించింది. దీనికోసం ముందుగా 199 మంది ఎఎస్‌ఒలను గుర్తించింది. వారి పూర్తి వివరాలను అందించాలని సంబంధిత శాఖలకు సాధారణ పరిపాలనశాఖ ఆదేశాలు జారీ చేసింది.

సచివాలయంలో మూడు ప్రధాన యూనిట్లు ఉంటాయి. వాటిల్లో న్యాయ, ఆర్థికశాఖ యూనిట్లతోపాటు ఇతర శాఖలు కలిపి సింగిల్ యూనిట్‌గా ఉంటుంది. ప్రస్తుతం సింగిల్ యూనిట్‌లో పనిచేసే సహాయ విభాగాధిపతులకు ఉద్యోగోన్నతి కల్పించాలని నిర్ణయించారు. వీరిలో ఎస్‌టి తరగతికి చెందిన వారు 11 మంది ఉండగా, వికలాంగులు ముగ్గురు ఉన్నారు. మిగిలిన వారంతా బిసి, ఇతర తరగతులకు చెందిన వారున్నట్లు తేలింది. వీరి వివరాలు సేకరించేందుకు 15 అంశాలతో కూడిన ప్రొఫార్మాను కూడా ప్రభుత్వం అన్ని శాఖలకూ పంపింది. పుట్టిన తేదీ, ఎఎస్‌ఒగా ఎప్పుడు విధుల్లో చేరారు, వారి ప్రొబేషన్ ఖరారైన తేదీ, కనీసం రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నారా, విద్యార్హతలు, వారి ఎసిఆర్ పత్రాలు, వారిపై ఏమైనా క్రమశిక్షణ చర్యలు, కేసులు ఉన్నాయా అన్న వివరాలు కూడా సేకరించనున్నారు.

## వెల్‌స్పన్ లివింగ్ సిఇఒ దిపాలికి అవార్డు

**ముంబయి :** వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ ఎండి, సిఇఒ దీపాలి గోయెంకా తొలిసారి సిఎన్‌బిసి చేంజ్ మేకర్స్ అవార్డును అందుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. దీర్ఘకాల వ్యాపార సవాళ్లను వినూత్న విధానాలను అనుసరించి ఎదుర్కోవటంతో పాటుగా, కొత్త మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకునే మహిళ సారథులను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందిస్తారని పేర్కొంది. తనకు ఈ గుర్తింపు వ్యక్తిగతం మాత్రమే కాదని వ్యాపార ప్రపంచంలో తమదైన మార్పును తీసుకురావాలని కృషి చేస్తున్న ప్రతి మహిళకు దక్కుతుందని దీపాలి పేర్కొన్నారు.


**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

**`E' Procurement Notice No.56/VMC/CDB/2023-24, Dt.07-03-2024**

GGMP, Roads, Drains, Steps, Patches, RCC,Approaches, Repairs, HDPE Pipe Line, Pipe Lines, New Ramp,UGD, Wall, Culverts, Slabs, Toilets, Bharat Rama Dr. BR. Ambedkar Statue of Social justice at Swarajya Maidanam entire premises works (Total.90 works)-Est. Amount. I559.94 Lakhs.

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**

Further details and any corrigendum can be seen @ www.tenderapeprocurementspv.in.

**S/d-For COMMISSIONER**


**ఫారం-బి**

**బహిరంగ ప్రకటన**

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా
(లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 12)

**సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ యొక్క వాటాదారులు శ్రద్ధ వహించుట కొరకు**

| క్ర.సం. | వివరాలు | వివరములు |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ పేరు | సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ |
| 2. | కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్‌తేది | 20/12/2007 |
| 3. | కార్పొరేట్ డెటార్ క్రింద ఇన్‌కార్పొరేటెడ్/ నమోదిత అథారిటీ | కంపెనీల చట్టం, 1956, ఆర్‌ఓసి హైదరాబాద్ |
| 4. | కార్పొరేట్ డెటార్ కార్పొరేట్ గుర్తింపు నెంబరు / లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు నెంబరు | U27100TG2007PLC056809 |
| 5. | కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా ఉన్నచో) చిరునామా | రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.73, లేన్ నెం.5, రోడ్ నెం.72, ప్రశాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500086 |
| 6. | ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు తేది | 29/02/2024 |
| 7. | కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది | 01/03/2024 (అందుబాటులో ఉన్న తేది: 04-03-2024) |
| 8. | లిక్విడేటర్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు & రిజిస్ట్రేషన్ నెంబరు. | డా.కె.వి.శ్రీనివాస్ రిజిస్ట్రేషన్ నెం. . IBBI/IPA-001/IP-P00520/2017-18/10945 |
| 9. | బోర్డులో నమోదు చేయబడినట్లుగా లిక్విడేటర్ చిరునామా మరియు ఇ-మెయిల్ | ప్లాట్ నెం.402, 4వ అంతస్తు, "అల్కాజర్ ప్లాజా & టవర్స్", బంజారాహిల్స్, రోడ్ నెం.1, హైదరాబాద్-500034 Email kvsrinivas12@gmail.com |
| 10. | లిక్విడేటర్‌తో సంప్రదించుటకు ఉపయోగించు చిరునామా మరియు ఇ-మెయిల్ | ప్లాట్ నెం.402, 4వ అంతస్తు, "అల్కాజర్ ప్లాజా & టవర్స్", బంజారాహిల్స్, రోడ్ నెం.1, హైదరాబాద్-500034 Email-cirp.sbil@gmail.com |
| 11. | క్లెయింలు దాఖలుచేయుటకు ఆఖరి తేది | 03/04/2024 |

ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమేమనగా **01-03-2024**న సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ యొక్క లిక్విడేషన్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించారు. సదరు ఉత్తర్వు కాపీ **04.03.2024**న దిగువ సంతకందారునికి అందినది.

**సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్** యొక్క వాటాదారులను వారి క్లెయింల ధృవీకరణలను **03.04.2024** లేదా ముందుగా లిక్విడేటర్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.

ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతో క్లెయింలను నేరుగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.

తప్పుడు లేదా తప్పుత్రోవపట్టించు క్లెయింలు దాఖలుచేసినచో జరిమానా విధించబడును.

**తేది: 05-03-2024**
ప్రదేశం: హైదరాబాద్

డా.కె.వి.శ్రీనివాస్
IBBI/IPA-001/IP-P00520/2017-18/10945
సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ విషయంలో లిక్విడేటర్

# పిఎస్‌యుల్లో ఆగని డిజిన్వెస్ట్‌మెంట్

- ఎన్నికల వేళలోనూ ఎన్‌ఎల్‌సిలో వాటాల విక్రయం
- రూ.2,100 కోట్ల సమీకరణ

**ముంబయి :** సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతోన్న సమయంలోనూ మోడీ సర్కార్ పిఎస్‌యుల్లో వాటాల విక్రయాన్ని దర్జాగా కొనసాగిస్తోంది. ఎన్‌ఎల్‌సి ఇండియా (ఇంతక్రితం నైవేలీ లిగ్నైట్ కార్ప్)లో 7 శాతం వాటాలను ప్రయివేటు శక్తులకు కట్టబెట్టే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందుకోసం గురువారం ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్‌ఎస్)ను తెరిచింది. ఇందులో రూ.2,100 కోట్ల విలువ చేసే 6.9 కోట్ల షేర్లను విక్రయించనుంది. సోమవారం రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి బిడ్లకు అవకాశం ఇవ్వగా. అదే రోజు ఇష్యూను ముగించనుంది. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా మార్కెట్లకు సెలవు. ఎన్‌ఎల్‌సి ఇండియాలో ప్రస్తుతం కేంద్రానికి 79.2 శాతం వాటా ఉంది. ఈ ఒఎఫ్‌ఎస్‌కు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, డిఎఎం కాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్ బ్రోకర్స్‌గా వ్యవహరిస్తున్నాయి. తాజా వాటాల విక్రయం తర్వాత ఎన్‌ఎల్‌సిలో ప్రభుత్వ వాటా 75 శాతం దిగువకు పడిపోనుంది. ఇటీవల ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో రూ.50వేల కోట్ల విలువ చేసే పిఎస్‌యుల వాటాలను విక్రయించాలని మోడీ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత 2023-24లో రూ.30,000 కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ చేయాలని నిర్దేశించుకుంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఏడు పిఎస్‌యుల్లో మైనారిటీ వాటాలను విక్రయించి.. రూ.12,504 కోట్లు తన ఖాజానాలో వేసుకుంది. ఈ నెల ముగింపు నాటికి రూ.30వేల కోట్ల వాటాల విక్రయ లక్ష్యాన్ని చేరాలని నిర్దేశించుకుంది. కాగా.. గురువారం బిఎస్‌ఇలో ఎన్‌ఎల్‌సి ఇండియా షేర్ 3.75 శాతం తగ్గి రూ.218.20 వద్ద ముగిసింది.


FUTURE GENERALI
TOTAL INSURANCE


## ఫ్యూచర్ జనరలీ నుంచి మహిళల కోసం ప్రత్యేక ప్లాన్

**ముంబయి :** ప్రముఖ బీమా కంపెనీ ఫ్యూచర్ జనరలీ ఇండియా మహిళల కోసం ప్రత్యేక వైద్య బీమా పాలసీని ఆవిష్కరించింది. గురువారం ఆ సంస్థ ఎండి, సిఇఒ అనుప్ రవ్ కొత్త పాలసీ 'హెల్త్ పవర్' ప్లాన్‌ను విడుదల చేశారు. ఇది ఇన్‌ఫెర్టిలిటీ ట్రీట్‌మెంట్, అప్పుడే పుట్టిన బిడ్డకు, నర్సింగ్ కేర్, సీనియర్ కేర్ తదితర ఫీచర్లను కలిగి ఉందన్నారు. ఒక మహిళకు అన్ని దశల్లోనూ ఈ పాలసీ ఉపయోగపడుతుందన్నారు. దేశంలో మోటారు బీమా పట్ల 53 శాతం అవగాహన కలిగి ఉంటే.. వైద్య బీమా పట్ల 32 శాతం మహిళలు మాత్రమే అవగాహన కలిగి ఉన్నారన్నారు. వ్యక్తిగతంగా 21 శాతం మంది మహిళలు మాత్రమే వైద్య బీమాను స్వతంత్రంగా ఎంచుకుంటున్నారని తెలిపారు. అందులోనూ 43 శాతం మంది తాము పని చేస్తున్న సంస్థలు, భర్త అందించినవేనని.. మిగిలిన 36 శాతం మంది కుటుంబ సభ్యుల్లో ఎవరైనా చొరవ తీసుకుంటే తప్పా పొందడం లేదన్నారు.

## యూకో బ్యాంక్ ఐఎంపిఎస్ స్కామ్‌పై దర్యాప్తు ముమ్మరం

**న్యూఢిల్లీ :** యూకో బ్యాంక్‌లో జరిగిన ఐఎంపిఎస్ భారీ మోసంపై సిబిఐ దర్యాప్తు వేగవంతం చేసింది. రాజస్థాన్, మహారాష్ట్రలోని 67 చోట్ల సోదాలు చేసింది. గతేడాది నవంబర్ 10-13 తేదీల మధ్య యూకో బ్యాంక్‌కు చెందిన 41 వేల మందికి పైగా ఖాతాదారుల ఖాతాల్లో అనుహ్యంగా నగదు జమ అయిన విషయం తెలిసిందే. అదే నెలలో 21న సిబిఐ కేసు నమోదు చేయగా. తాజాగా విచారణను వేగవంతం చేసింది. ఏడు ప్రయివేటు బ్యాంకుల్లోని 14,600 ఖాతాదారుల నుంచి ఐఎంపిఎస్ లావాదేవీల ద్వారా యూకో బ్యాంకులోని 41వేల ఖాతాదారులకు తప్పుగా మళ్లించినట్లు సిబిఐ ప్రాథమికంగా గుర్తించింది. ఇతర బ్యాంకు ఖాతాల్లో ఎలాంటి నగదు కట్ అవకుండానే యూకో బ్యాంక్ ఖాతాదారుల ఖాతాల్లో నగదు జమ కావడంపై సిబిఐ విచారిస్తోంది.

## ఇండోనేషియాతో రూపీ కరెన్సీతో వాణిజ్యం

- ఇరు దేశాల మధ్య ఒప్పందం

**న్యూఢిల్లీ :** స్థానిక కరెన్సీతో ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి ఆర్‌బిఐ, ఇండోనేషియా సెంట్రల్ బ్యాంక్‌లు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. దీంతో ఎగుమతిదారులు, దిగుమతిదారులు తమ దేశీయ కరెన్సీలలో ఇన్‌వాయిస్, చెల్లింపులకు ఇది వీలు కల్పించనుంది. అదే విధంగా విదేశీ మారకపు మార్కెట్ అభివృద్ధికి సహాయపడనుంది. ఇందుకోసం గురువారం ముంబయిలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, బ్యాంక్ ఇండోనేషియా (బిఐ) గవర్నర్ పెర్రీ వార్జియోలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలో ద్వైపాక్షికంగా భారత రూపాయి, ఇండోనేషియా రూపియా (ఐడిఆర్) వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామని శక్తికాంత దాస్ తెలిపారు.

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

**అధికారంలోకి వస్తే అక్రమ కేసులు ఎత్తేస్తాం • శంఖారావం సభలో నారా లోకేష్**

ప్రజాశక్తి - హిందూపురం

టిడిపి అధికారంలోకి రాగానే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. అన్ని నియోజకవర్గాలకు నీరిచ్చి సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. శంఖారావం 2వ విడత యాత్ర శ్రీసత్యసాయి జిల్లాలో గురువారం ప్రారంభమైంది. మడకశిరలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... 'వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారు. చాలా మందిని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారు. టిడిపి అధికారంలోకి రాగానే అక్రమ కేసులన్నింటినీ ఎత్తేస్తాం. కేసులు బనాయించిన అధికారులపై జ్యుడీషియల్ విచారణకు ఆదేశిస్తాం' అని అన్నారు. గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం అరాచక పాలనను సాగిస్తోందన్నారు. ఎలాంటి విజన్ లేని వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌హన్‌రెడ్డి అని, గంజాయి, ఇసుక, మద్యం అక్రమాలకు పాల్పడుతూ డబ్బులను దోచుకోవడంలో ఆయనకు విజన్ ఉందని విమర్శించారు. ఆయన మొదటిసారి విశాఖకు వెళ్తే అక్కడ ఎల్జీ పాలిమర్స్‌లో గ్యాస్ లీకైంది, రెండోసారి ఫ్యాక్టరీలో రియాక్టర్లు పేలిపోయాయన్నారు. వైసిపి పాలనలో నిత్యావసర ధరలు పెరగడంతో సామాన్యులు బతకడం కష్టంగా మారిందన్నారు. బాబాయ్ వివేకానంద రెడ్డిని చంపింది ఎవరు..? చంపించిందెవరు..? సూత్రధారులు, పాత్రధారులు ఎవరు..? అన్న వాటిపై ఇంతవరకు విచారించకపోవడంలో ముఖ్యమంత్రి ఆంతర్యం ఏమిటంటూ స్వయానా ఆయన చెల్లి సునీత ఆరోపిస్తున్న ప్రశ్నలకు జగన్‌మోహన్‌రెడ్డి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లాలో అనేక పాపాలు చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి... హిందూపురంలోనూ అక్రమాలు చేసేందుకు తరచూ ఇక్కడికి వస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తికి హిందూపురం ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి, మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న, టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్‌తో పాటు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న లోకేష్

## విద్యుత్ వాహన ధరలు పెరగొచ్చు..!

- ఇవి పరిశ్రమ రాయితీలకు గుడ్‌బై

**న్యూఢిల్లీ :** దేశంలో విద్యుత్ వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన ఫేమ్-2 పథకానికి కేంద్ర ప్రభుత్వం ముగింపు పలకనుంది. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పథకం 2024 మార్చి 31తో ముగియనుంది. కాగా.. దీన్ని మరో నాలుగు నెలల పాటు గడువును పొడిగిస్తారని, ఇందుకోసం అదనంగా రూ.500 కోట్లు కేటాయిస్తారని వచ్చిన రిపోర్టుల్లో వాస్తవం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫేమ్ పేరిట రెండు దఫాల్లో విద్యుత్తు వాహన కొనుగోళ్లకు కొంత రాయితీ ఇచ్చారు. అన్ని రకాల ఇవిలకు రూ.11,500 కోట్ల రాయితీలు ఇచ్చారు. ఈ నెలతో గడువు ముగియనున్న నేపథ్యంలో ప్రోత్సాహకాలను వెనక్కి తీసుకోవడంతో విద్యుత్ వాహన ధరలు పెరగనున్నాయని ఆ పరిశ్రమ వర్గాలు తెలిపాయి.


ప్రీ పబ్లికేషన్ ఆఫర్

PSBH

రీటా నేర్చిన పాఠం

1975-1985 జ్ఞాపకాలు

బృందాకారత్ ఆత్మకథాత్మక కథనం ఇది

మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా

పేజీలు : 200
వెల : 200/-

అన్ని జిల్లాలలో ఆవిష్కరణ ఉంటుంది

మార్చి 7వ తేదీలోపు ఆర్డర్ పంపి డబ్బులు చెల్లించినవారికి రూ.200 పుస్తకం రూ.100లకే అందించగలం. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు.

వివరాలకు : డి.రమాదేవి, ప్రధాన కార్యదర్శి, ఐద్వా
లక్ష్మయ్య, ప్రజాశక్తి బుక్‌హౌస్
94900 98620, 9490099057

PSBH

సంపాదకీయం

# నిరంకుశత్వానికి చెంపదెబ్బ

కర్కశమైన ఉపా చట్టానికి బలైన ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా పదేళ్ల జైలు జీవితం తరువాత, గురువారం నాడు నిర్దోషిగా నాగపూర్ జైలు నుంచి విడుదల కావటం ప్రజాస్వామ్యవాదులందరికీ సంతోషం కలిగించే వార్త. పాలకులు ఎంత నిర్దయగా వ్యవహరిస్తారో, ఎంత నిరంకుశంగా ప్రవర్తిస్తారో, ఎంత కుట్రపూరితంగా దబాయిస్తారో చెప్పటానికి ఈ కేసు ఒక ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్‌లోని అమలాపురానికి చెందిన సాయిబాబా అరెస్టు అయ్యే సమయానికి ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. మావోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నారనే నెపంతో 2014లో ఆయన్ని, మరో ఐదుగురిని మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆ కేసుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) విచారణ జరిపి, సాయిబాబా తదితరులు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని, దేశంపై యుద్ధం చేస్తున్నారని పేర్కొంటూ, వారిపై కోరలు తొడిగిన ఉపా చట్టాన్ని ప్రయోగించింది. గడ్చిరోలి సెషన్స్ కోర్టు విచారణ జరిపి, సాయిబాబాకు అంగవైకల్యం ఉన్నప్పటికీ, మెదడు ప్రమాదకరమని వ్యాఖ్యానించి, 2017 మార్చిలో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పింది. దీనిపై అప్పీలుకు వెళ్లగా, మహారాష్ట్ర హైకోర్టు 2022లో అక్టోబరు 14వ తేదీన కేసును కొట్టివేసింది. సాయిబాబా తదితరులపై మోపిన నేరాలను దర్యాప్తు సంస్థ నిరూపించలేకపోయిందని, కాబట్టి వారిని వెంటనే విడుదల చేయాలని తీర్పునిచ్చింది. దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆరోజే సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ఆ అత్యున్నత న్యాయస్థానం ఆగమేఘాల మీద విచారించి, హైకోర్టు తీర్పును పక్కన పెట్టింది. కేసును మొదటినుంచి విచారించాలని 2023 ఆగస్టు 19న ఆదేశించింది. పునర్విచారణ అనంతరం, మహారాష్ట్ర హైకోర్టు ఈనెల 5వ తేదీన తన గత తీర్పునే పునరుద్ఘాటించింది. ఇది నిరంకుశ పాలకులకు గట్టి చెంపదెబ్బ.

90 శాతం వైకల్యంతో పోలియో బాధితుడైన సాయిబాబా దాదాపు పదేళ్ల పాటు జైల్లో నానా ఇబ్బందులూ ఎదుర్కొన్నారు. వీల్‌ఛైర్‌కే పరిమితమైన ఆ మేధావి రోజువారీ కాలకృత్యాలకు కూడా ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి! హృద్రోగం, కడుపులో గడ్డతో సహా 19 రుగ్మతల పీడితుడు ఆయన. 1950 నాటి కేంద్ర చట్టం ప్రకారం... కుటుంబ సభ్యులకు అందుబాట్లో ఉండేలా హైదరాబాదు చర్లపల్లి జైలుకు మార్చాలని, తగిన వైద్యం అందించాలని కుటుంబ సభ్యులూ, ప్రజాసంఘాల నాయకులూ జైళ్లశాఖను, రాష్ట్ర గవర్నరునూ పదే పదే కోరినా ఎలాంటి స్పందనా లేకుండా పోయింది! కేసు విచారణ కాలంలోనూ బెయిలు కోసం పెట్టుకున్న విజ్ఞప్తులన్నీ చెత్తబుట్ట పాలయ్యాయి. తాను ప్రాణాలతో బయటికి వస్తాననుకోలేదని సాయిబాబా చేసిన వ్యాఖ్య- ఈ దేశ న్యాయవ్యవస్థపై పొగచూరుతున్న అప నమ్మకానికి ప్రతీక.

ఒక్క సాయిబాబా విషయంలోనే కాదు; ప్రజల పక్షాన మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా బిజెపి ప్రభుత్వం ఇలాంటి కర్కశమైన వైఖరినే అవలంబిస్తూ వస్తోంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించటం వంటి కనీస ప్రజాస్వామిక స్పందనను దేశద్రోహ చర్యగా పరిగణిస్తోంది. తన మాట వినని ప్రతిపక్ష రాజకీయ పార్టీలపై ఇడి, సిబిఐలను ఉసిగొల్పుతున్న చందంగానే- మతోన్మాద, ఉదారవాద ధోరణులను ఎండగడుతున్న మేధావులు, పాత్రికేయులపైనా నిరంకుశ పంజా విసురుతోంది. భీమా కొరేగావ్ కుట్ర అంటూ 16 మంది వామపక్ష, ప్రజాతంత్రవాదులపై ఉపా చట్టాన్ని బనాయించి, జైళ్లలో ఉంచింది. తీస్తా సెతల్వాద్, ఆకార్ పటేల్, సిద్ధిఖీ కప్పన్ వంటి జర్నలిస్టులపై నిరాధార ఆరోపణలతో వేధింపులకు పాల్పడింది. రైతుల పోరాటానికి మద్దతుగా వార్తలు ఇస్తుందన్న అక్కసుతో 'న్యూస్‌క్లిక్' వెబ్ పత్రికపై అక్రమ కేసులు బనాయించి, ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థను, మరో ఇద్దరినీ జైల్లో పెట్టింది. ఎక్కడ ఎవరు ప్రశ్నించినా ఇదే పరిస్థితి ప్రాప్తిస్తుందని అనేక సందర్భాల్లో, అనేకమందిపై కేసులు బనాయించటం ద్వారా, తన పరివారంతో విద్వేష ప్రచారం చేయటం ద్వారా బిజెపి దేశానికి భయ సందేశం పంపిస్తోంది. సాయిబాబా తదితరులపై బనాయించిన నిరాధార కేసుల డొల్లతనం బయటపడ్డాకైనా కాషాయ ప్రభుత్వం కళ్లు తెరవాలి. నిరంకుశాలూ, నియంతృత్వాలూ, విద్వేష ఉన్మాదాలూ కలకాలం సాగబోవని ఇకనైనా గ్రహించాలి!

మహనీయుల మాట

స్త్రీ పురుషుడిపై ఆధార పడాల్సి వస్తోంది.
తల్లిదండ్రులు పిల్లలపై ఆధార పడాల్సి వస్తోంది.
ఈ పరాధీనతకు మూలం సొంత ఆస్తే.
కమ్యూనిస్టు సమాజం సొంత ఆస్తిని
రద్దు చేస్తుంది.

**- కారల్ మార్క్స్, ఏంగెల్స్**
కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక

# సమిష్టిగా..సమానత వైపు...

సందర్భం

**మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

లక్షలాది ఉద్యోగినులు, మహిళా కార్మికులు పని గంటల కోసం, సమాన వేతనాల కోసం ఉద్యమిస్తున్నారు. మరోవైపు సమానంగా, సంతోషంగా ప్రేమతో జీవించే నూతన సమాజం గురించి కలలు కంటున్నాం. కానీ అడుగడుగునా అసమానత, విద్వేషాలు!! దినదినగండంగా జీవించే కోట్లాది మంది మహిళలు వర్గ ఆధిపత్యం, పురుష దురహంకారం, కుల అణచివేత, వివక్షత కలగలసి మహిళలు అసమానతను ఎదుర్కొంటున్నారు. అందరినీ భాగస్వాములను చేసే స్ఫూర్తితో అసమానతను అధిగమించాలన్నది ఈ సంవత్సరం మార్చి 8 థీమ్‌గా ప్రకటించారు.

**మహిళా దినోత్సవ చారిత్రక నేపథ్యం**

మహిళలు తమకు తామే యంత్రాలుగా మారిపోయారు. 1867 జూన్ మాసంలో లండన్‌లోని దినపత్రికలన్నీ 'అధిక శ్రమతో మృతి' శీర్షికతో ఇరవయ్యేళ్ల యువతి మరణం గురించి రాశాయి. ఆమె సగటున రోజుకి పదహారున్నర గంటలు కుట్టు పని చేసింది. అధిక శ్రమ వల్ల మరణించే వారిలో ఆమె ఒకరు. 8 గంటల పని, కార్మిక వేతనాల కోసం పోరాటాలు సాగుతున్న నేపథ్యంలో 1889లో సోషలిస్టు ఇంటర్నేషనల్ సదస్సులో జాతీయతతో సంబంధం లేకుండా స్త్రీపురుషులిరువురికీ సమాన పనికి సమాన వేతనాన్ని డిమాండ్ చేయాలని తీర్మానించారు. 1907లో మొట్టమొదటి సోషలిస్టు 'మహిళా' మహాసభ స్టట్‌గార్ట్‌లో జరిగింది. స్త్రీలు, పురుషులకు సార్వత్రిక ఓటు హక్కు అమలు చేయాలని ఆ సభ తీర్మానించింది. ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు అని చెప్పుకునే ఏ దేశంలోనూ (ఇంగ్లాండ్‌తో సహా) ఆనాటికి సార్వత్రిక ఓటు హక్కు లేదు. 1909 ఫిబ్రవరి 20 చివరి ఆదివారం నాడు అమెరికాలోని పలు ప్రాంతాల్లో మహిళా ఓటు హక్కు ప్రదర్శనలలో స్త్రీపురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇది జాతీయ స్థాయిలో జరిగిన మొదటి మహిళా హక్కుల దినోత్సవం. 1910 ఆగస్టులో జరిగిన రెండవ అంతర్జాతీయ మహిళా సదస్సు ఓటు హక్కు, మెటర్నిటీ ఇన్సూరెన్సు, మాతా శిశుసంరక్షణ, యుద్ధానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేసింది. ప్రత్యేకంగా ఓటు హక్కు, సామాజిక సమస్యల డిమాండ్లతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపాలని పిలుపునిచ్చింది.

**డి. రమాదేవి**

**మార్చి ఎనిమిదినే ఎందుకు?**

రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్‌లో 1917 మార్చి 8న లక్షలాది మంది మహిళా కార్మికులు రొట్టె కావాలి, శాంతి కావాలి అని మొదటి ప్రపంచ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ సమ్మె చేశారు. ఇతర ఫ్యాక్టరీలలో పని చేస్తున్న కార్మికులను కూడా సమ్మె చెయ్యమని ప్రదర్శనగా ఆయా ఫ్యాక్టరీల దగ్గరకు వెళ్లారు. విద్యార్థులు, కార్యాలయ ఉద్యోగులు కూడా వారితో చేరారు. లక్షలాది మంది కార్మికుల సమ్మెతో అది సార్వత్రిక సమ్మెగా మారింది. ఫలితంగా మార్చి 16 నాటికి జారు ప్రభుత్వం కూలిపోయింది. 1921లో 3వ అంతర్జాతీయ సదస్సు (ఇంటర్నేషనల్) రష్యా విప్లవానికి దారితీసిన మహత్తర మహిళా కార్మికుల స్ఫూర్తితో మార్చి 8ని శాస్వతంగా మహిళా దినోత్సవ తేదీగా నిర్ణయించింది.

1921 వరకూ రష్యాలో మినహా ఇతర దేశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఏదో ఒక ఆదివారం నిర్వహించేవారు. మూడవ ఇంటర్నేషనల్ నిర్ణయంతో 1921 నుండి అన్ని దేశాలలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ప్రారంభమైంది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం తూర్పు యూరప్ దేశాలు సోషలిస్టు దేశాలుగా ఆవిర్భవించాయి. ఈ దేశాలన్నింటా మహిళా హక్కుల దినంగా మార్చి 8 నిజరపడంతో ఇది విస్తరించింది. 1960, 70 దశకాలలో వచ్చిన స్త్రీవాద ఉద్యమం, 1975వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి తీర్మానం ఫలితంగా అన్ని దేశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించసాగారు.

**మహిళాభివృద్ధికి పెట్టుబడి**

అన్ని తరగతులను కలుపుకుని ఎదిగే సమాజానికి మహిళల అభివృద్ధి కీలకమైనది. మహిళల అభివృద్ధి అంటే అది సమాజం అంతటికీ అభివృద్ధి అన్నది అందరి మాట. అందుకు కీలకమైంది బడ్జెట్ కేటాయింపులు. 360 బిలియన్ డాలర్లను మహిళల అభివృద్ధికి, సమానత్వ సాధనకు వినియోగించాల్సిన అవసరం ఉందని ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం అంచనా వేసింది. మహిళలకు తమ హక్కుల గురించి తెలియడం ద్వారా పేదరికం నుండి బయటపడడం సాధ్యమవుతుంది. బిడ్డల పెంపకం, కుటుంబ నిర్వహణ, పెద్దల బాధ్యత, తదితర సేవారంగం సమగ్రంగా విస్తరిస్తే నిర్మాణ రంగం కంటే 3 రెట్లు ఎక్కువ ఉద్యోగాలు పెరుగుతాయని ఒక అంచనా. ఈ రోజు ప్రపంచీకరణ నేపథ్యంలో మన దేశంలోనూ, ప్రపంచంలోనూ పేదరికం మరీ ముఖ్యంగా మహిళల్లో పెరుగుతున్నది. ఇవే పద్ధతులు కొనసాగితే 2030 నాటికి 34.2 కోట్ల మంది మహిళలు పేదరికంలో ఉంటారని అంచనా.

> **మాటల్లో మాత్రమే కాదు, చేతల్లోనూ సమానత కావాలి. ఎలాంటి నిబంధనలు లేకుండా స్త్రీలకు సమాన హక్కులు కల్పించిన మొట్టమొదటి దేశం సోవియట్ రష్యా. ఆ తర్వాత అనేక పోరాటాల ఫలితంగా వివిధ దేశాల చట్టాలలో మార్పులు చేస్తున్నా అనేక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. సుప్రీంకోర్టు ఈ వారంలోనే కోస్టుగార్డ్ మహిళా అధికారుల ఉద్యోగాల సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి తలంటింది. స్కీం వర్కర్లు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ మహిళా కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారు. సమాన ఆస్తి హక్కు చట్టం అమలు కావడం లేదు. పురుషాహంకారం స్త్రీలపై హింసకు కారణం అవుతున్నది. చట్టసభలలో రిజర్వేషన్ల అమలును బిజెపి మోసపూరితంగా వాయిదా వేసింది.**

**తక్షణ సమస్యలు - మార్పుకు మార్గాలు**

సరైన వేతనాలతో కూడిన ఉపాధి నేటి తక్షణ అవసరం. సామాజిక భద్రతా చర్యలు బలపడాలి. ధరలుతగ్గించడానికి ప్రజాపంపిణీ వ్యవస్థ మెరుగు పడాలి. విద్య, ఆరోగ్యానికి ప్రభుత్వ కేటాయింపులు పెరిగితేనే, ప్రత్యేకంగా స్త్రీలకు కేటాయింపులు చేస్తేనే వారికి అవకాశాలు మెరుగవుతాయి. సామాజిక పెన్షన్లు ఎన్నికల ప్రయోజనాల కోసమని తప్పుడు ప్రచారం జరుగున్నది. దేశంలో ఉన్న ఉద్యోగులందరు తమ అనుభవంతో సిపిఎస్ కాదు/ఒపిఎస్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా చర్యలు ఎవరి దయాదాక్షిణ్యాలు కావు. ఇవి హక్కులు. కానీ పొదుపు చర్యల పేరుతో తీసుకుంటున్న చర్యలు యూజర్ చార్జీలు, పరోక్ష పన్నులు మహిళల జీవితాన్ని పేదరికంలోకి నెడుతున్నాయి.

**సమానతల లక్ష్యంగా మార్చి 8**

మాటల్లో మాత్రమే కాదు, చేతల్లోనూ సమానత కావాలి. ఎలాంటి నిబంధనలు లేకుండా స్త్రీలకు సమాన హక్కులు కల్పించిన మొట్టమొదటి దేశం సోవియట్ రష్యా. ఆ తర్వాత అనేక పోరాటాల ఫలితంగా వివిధ దేశాల చట్టాలలో మార్పులు చేస్తున్నా అనేక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. సుప్రీంకోర్టు ఈ వారంలోనే కోస్టుగార్డ్ మహిళా అధికారుల ఉద్యోగాల సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి తలంటింది. స్కీం వర్కర్లు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ మహిళా కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారు. సమాన ఆస్తి హక్కు చట్టం అమలు కావడం లేదు. పురుషాహంకారం స్త్రీలపై హింసకు కారణమవుతున్నది. చట్టసభలలో రిజర్వేషన్ల అమలును బిజెపి మోసపూరితంగా వాయిదా వేసింది.

మహిళల సమానత సాధన ప్రజల సమానతతో ముడిపడి ఉందని సోషలిస్టు మహిళా నేతలు ఆనాడే విస్పష్టంగా ప్రకటించారు. లక్షలాది మంది మహిళలు (మన రాష్ట్రంలో అంగన్వాడీ, మున్సిపల్ కార్మికులు) కనీస వేతనాలు ఉపాధి, ఉద్యోగ భద్రత, హింస లేని సమాజం కోసం పోరాడుతున్నారు. ఈ సమస్యలన్నీ సమస్త కార్మిక వర్గం హక్కుల విజయంతో, సంక్షేమంతో ముడిపడి ఉన్నాయి.

ఆర్థిక అసమానతలేగాక, సామాజిక అసమానతలు కూడా స్త్రీలను రెండవ స్థాయికి నెట్టివేశాయి. కుటుంబ నిర్వహణ, భద్రత లేకపోవడం స్త్రీల ఉపాధికి ఆటంకంగా ఉన్నాయి. విసుగు పుట్టించే ఇంటి పని, బిడ్డల పెంపకం తదితర గృహ సంబంధిత పనులు సామాజికీకరణ చెందాలని గురజాడ ప్రకటించాడు. లెనిన్ ఆచరించి చూపాడు. పురుషాధిపత్య సంస్కృతి పురుషులలో మాత్రమే కాదు, స్త్రీలలో కూడా ఆవరించి ఉంది. ఈ ఆధిపత్య భావజాలం మీద యుద్ధం జరగాలి. స్త్రీల శ్రమను కారుచౌకగానూ, అసలు వేతనమే లేకుండానూ చేసే పెట్టుబడిదారీ వర్గం, వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాలి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక ఈవెంట్ కాదు. ఒక పోరాట చిహ్నం. కార్మిక మహిళలు, విద్యావంతులైన చైతన్యవంతమైన మహిళలు తమలాగే బాధలు అనుభవిస్తున్న కార్మిక సోదరులతో కలిసిసాగించిన పోరాట గాథల గానం. సాగించాల్సిన ఉద్యమాల ప్రతిజ్ఞా కార్యక్రమం. స్త్రీల ఐక్యత, పోరాడే మార్గంపై స్పష్టత, సృజనాత్మకంగా నూతన ఒరవడిలో రైతులను, కూలీలను సమస్త మహిళా కార్మికులను, గృహిణులను కలుపుకొని పోరాటాలకు అడుగులు కలపాలి. అందుకు వేదిక మార్చి 8. సమానత, ఉపాధి హక్కుల భద్రత లక్ష్యాల సాధన కోసం ప్రతిజ్ఞ తీసుకుందాం.

**/ వ్యాసకర్త ఐద్వా రాష్ట్ర కార్యదర్శి /**

# మహిళలను మోసం చేసిన మోడీ

సందర్భం

> **ప్రజలకు ఆహారం, ఆరోగ్యం, విద్య అందించడానికి, సంక్షేమ పథకాలను అమలు చేయటానికి ప్రభుత్వం రకరకాల స్కీమ్‌లను ప్రారంభించింది. కానీ పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సేవలందిస్తున్న అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించలేదు. గ్రాట్యూటీకి అర్హులే అని అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు చెప్పినా కేంద్ర పట్టించుకోలేదు. ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఎఎన్ఎమ్, సర్వశిక్షా అభియాన్, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కార్మికులకు కనీసం ఐఎల్‌సి సిఫార్సులు అమలు కావటం లేదు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని స్కీమ్ వర్కర్లు కోరుతున్నారు.**

'ప్రతి రోజు ఆకలితో చావటం కన్నా పోరాడుతూ చావటం మేల'నే నినాదంలో 1885లో న్యూయార్క్ నగరంలోని బట్టల మిల్లులో పనిచేసే మహిళా కార్మికులు సమ్మె చేశారు. సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి నాటి పాలకులు వారి మీద కాల్పులు జరిపారు. అయినా భయపడకుండా పనిగంటలు తగ్గించాలని, వేతనాలు పెంచాలని, ఉపాధి భద్రత కల్పించాలని దశలవారీగా అనేక పోరాటాలు చేశారు. పోరాటాలతోనే పాలకుల మెడలు వంచి మహిళా కార్మికులు అనేక హక్కులు సాధించుకున్నారు. ఆ పోరాట వారసత్వం కొనసాగించాలని కమ్యూనిస్టు ఇంటర్నేషనల లో క్లారాజెట్కిన్, కృపస్కయా, అలెగ్జాండ్రా కొల్లంతాయ్ తదితర మహిళా నేతలు చేసిన కృషి ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని నిర్ణయించారు. లింగ సమానత్వం సాధించటం ద్వారా మహిళలు ఆర్థికంగా సాధికారిత సాధించాలని ఐక్యరాజ్య సమితికి చెందిన యునెస్కో ప్రకటించింది. మహిళా ఆర్థిక సాధికారిత సాధించడమంటే పౌష్టికాహారం, విద్య, వైద్యం అందించడానికి ప్రభుత్వాలు బాధ్యత వహించాలని యునెస్కో కోరింది. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని పిలుపునిచ్చింది.

**మోడీ హయాంలో అట్టడుగుకు...**

భారతదేశం మానవాభివృద్ధి సూచీలో 132వ స్థానానికి, ప్రపంచ ఆకలి సూచీలో 111వ స్థానానికి పడిపోయింది. మహిళా అక్షరాస్యత 65 శాతానికి మించి లేదు. ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలలో అయితే 50 శాతం లోపుగానే ఉంది. చిన్న పిల్లలు ఆహారం అందక చనిపోతున్నారు. 42 శాతం పిల్లలు, 52 శాతం మహిళలు రక్తహీనతకు గురౌతున్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయి. దేశంలో 90 శాతం మంది మహిళలు ఎటువంటి భద్రత, కనీస వేతనాలు లేని అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు.

**కె. సుబ్బరావమ్మ**

**రాష్ట్రంలోనూ అదే స్థితి**

మన రాష్ట్రంలో బిల్డింగ్, బ్రాండెక్సు గార్మెంట్, ఆక్వా, బీడీ, పొగాకు గ్రేడింగ్, స్పిన్నింగ్ మిల్లులు, చింతపిక్కలు, జీడిపిక్కలు, షాప్ ఎంప్లాయీస్, స్వయం ఉపాధి తదితర రంగాలలో లక్షలాది మంది మహిళలు అసంఘటిత కార్మికులుగా పని చేస్తున్నారు. షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న వారికి ప్రతి 5 సంవత్సరాలకు పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతన సవరణ జరగాలి. కాని రాష్ట్రంలో 15 సంవత్సరాల నుండి వేతన సవరణ జరగలేదు. ఫలితంగా కార్మికులకు అతి తక్కువ వేతనాలు అందుతున్నాయి. రూ. 5 నుండి రూ.10 వేల లోపు ఆదాయమే వస్తున్నది. ఎటువంటి ఉద్యోగ భద్రత లేదు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ వంటి కార్మిక చట్టాలు అమలు కావడంలేదు. లైంగిక వేధింపుల నిరోధానికి కమిటీలు వేయాలన్న సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను బుట్టదాఖలు చేశారు. ఫలితంగా విజయనగరం బయోటెక్‌లో ఒక కార్మికురాలు వేధింపులు భరించలేక బయటకు వచ్చి కేసు నమోదు చేసినా ప్రభుత్వం నుండి కనీస చర్యలు లేవు. రెండు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్, లేబర్ అధికారులు, దిశ పోలీస్ స్టేషన్ చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఇది ఒక ఘటన మాత్రమే. ఇలాంటివి రాష్ట్రంలో కోకొల్లలు. అయినా పాలకులకు చీమ కుట్టినట్టు కూడా లేదు.

**స్కీమ్స్ వర్కర్లకు ఉద్యోగ భద్రత!**

ప్రజలకు ఆహారం, ఆరోగ్యం, విద్య అందించడానికి, సంక్షేమ పథకాలను అమలు చేయటానికి ప్రభుత్వం రకరకాల స్కీమ్‌లను ప్రారంభించింది. కానీ పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సేవలందిస్తున్న అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించలేదు. గ్రాట్యుటీకి అర్హులే అని అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు చెప్పినా కేంద్ర పట్టించుకోలేదు. ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఎఎన్ఎమ్, సర్వశిక్షా అభియాన్, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కార్మికులకు కనీసం ఐఎల్‌సి సిఫార్సులు అమలు కావటంలేదు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని స్కీమ్ వర్కర్లు కోరుతున్నారు.

**రాజ్యాంగ ఉల్లంఘన**

1950 లోనే ఆర్టికల్ (12,15,16) ద్వారా భారత రాజ్యాంగం స్త్రీపురుషులకు సమాన అవకాశాలు కల్పించింది. చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని 1996 నుండి మహిళలు పోరాడుతున్నారు. ఆ పోరాటాల ఫలితంగా 2010లో రాజ్యసభలో మహిళా బిల్లు ఆమోదం పొందినా లోక్‌సభలో అటకెక్కించారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినా మోడీ మహిళా రిజర్వేషన్ల అమలు హామీ నిలబెట్టుకోలేదు. పదేళ్ల పాలన పూర్తి కావస్తున్న సమయంలో సరిగ్గా ఎన్నికల ముందు నక్కజిత్తులతో బిజెపి ప్రభుత్వం 2023 సెప్టెంబరులో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించింది. 2029లో నియోజక వర్గాల పునర్ విభజన తరువాత మాత్రమే మహిళా రిజర్వేషన్ల అమలులోకి వస్తాయని మెలిక పెట్టి మహిళలను మోసం చేశారు.

**మహిళలకు రక్షణ కరువు**

గుజరాత్‌లో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, ఆమె కుటుంబ సభ్యులను హత్య చేసిన 11 మందిని సత్ ప్రవర్తన పేరుతో మోడీ ప్రభుత్వం విడుదల చేసింది. క్రీడల్లో పతకాలు సాధించి దేశానికి వన్నె తెచ్చిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎం.పి లైంగిక వేధింపులకు పాల్పడినా ఎటువంటి చర్యా తీసుకోలేదు. మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి నడిరోడ్డుపై ఊరేగించినా మోడీ ప్రభుత్వంలో చలనం లేదు. బిజెపి తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పోరాడుతున్న వేలాది మంది రైతులు, మహిళల పట్ల ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించింది. మన రాష్ట్రంలో ఈ కాలంలో హక్కుల, సమానత్వ సాధన కోసం మహిళా పోరాటాలు అనేకం జరిగాయి. వేతనాల పెంపు గ్రాట్యుటీ అమలు, ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వ నిర్బంధాలు, ఎస్మా లాంటి చట్టాలనెదిరించి అంగన్వాడీలు 42 రోజులు చారిత్రాత్మక సమ్మె చేశారు. సర్వశిక్షా అభియాన్, ఆశా, మున్సిపల్ కార్మికులు సాహసోపేత పోరాటం చేశారు. ఈ పోరాటాలను అణచటానికి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దించినా ప్రజలు, లబ్ధిదారుల మద్దతుతో పోరాడి విజయాలు సాధించారు. పోరాటాలతో ప్రారంభమై, అనేక హక్కులు సాధించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళా విముక్తి సాధనే లక్ష్యంగా సాగాలి.

**శ్రామిక మహిళల డిమాండ్లు**

- స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి. కనీస వేతనాలు రూ.26,000 చెల్లించాలి. పెన్షన్ రూ.10,000 ఇవ్వాలి.
- అసంఘటిత రంగ, ఇంటి పనివారు, వ్యవసాయ కార్మికులతో సహా శ్రామిక మహిళలు అందరికీ సమాన పనికి సమాన వేతనం, మెటర్నటీ లీవ్ 6 నెలలు అమలు చేయాలి.
- మహిళా కార్మికుల సంఖ్యతో సంబంధం లేకుండా పనిచేసే ప్రాంతాలలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి. మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు నిర్మించాలి. మహిళలకు రుతుక్రమం సమయంలో ప్రత్యేక సెలవులు, ఉచిత శానిటరీ ప్యాడ్లు ఇవ్వాలి.
- మహిళలపై సైబర్ బెదిరింపులు, వేధింపులు, హింసను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం చెయ్యాలి.
- పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలి. ఆహార వస్తువులపై జిఎస్‌టి రద్దు చేయాలి. 15 రకాల సరుకులను రేషన్ షాపుల ద్వారా అందించాలి.
- పార్లమెంటు, అన్ని రాష్ట్ర అసెంబ్లీలలో 2024 నుండి 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలుచేయాలి.
- పట్టణాలలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను నిర్వహించాలి.
- ప్రభుత్వ పథకాలకు బడ్జెట్ పెంచాలి.
- నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.

**/ వ్యాసకర్త : ఎ.పి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి /**

జనవాక్యం

## ఓటుకి నోటు నేరమే

సుప్రీంకోర్టు చట్ట సభల్లో సభ్యుల ప్రవర్తనపై కీలక తీర్పు వెలువరించింది. చట్టసభల్లో లంచం తీసుకుని ప్రశ్నలు వేయడం, ఓటు వేయడం లాంటి పనులు నేరం క్రిందకు వస్తాయని, ఈ విషయంలో ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు చట్టం నుండి ఎలాంటి మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పింది. సభ్యులకు పార్లమెంట్ కల్పిస్తున్న ప్రత్యేక రక్షణలు వారిని అవినీతి సంబంధిత కేసుల నుండి రక్షించడానికి ఉద్దేశించినవి కావని తెలిపింది. చట్టసభల్లో భయమూ ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా అభిప్రాయం తెలపడానికి రాజ్యాంగం సభ్యులకు ప్రత్యేక రక్షణ కల్పించడం జరిగింది. ఆ హక్కుని అన్వయించి కొన్ని అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన ఉదంతాలు అప్పుడప్పుడూ వెలుగు చూస్తున్నాయి. అందులో ముఖ్యమైనది లంచం తీసుకుని ప్రశ్నలు అడగడం. లేదా ముడుపులు తీసుకుని ఓటు వేయడం. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా ఈ ధోరణి పెరగడానికి ఒక కారణం. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తన మైనారిటీ ప్రభుత్వాన్ని కొంతమంది సభ్యులకు లంచం ఇచ్చి అనుకూలంగా ఓటేయించుకుని నిలబెట్టుకున్నారు. అప్పుడు లంచం తీసుకున్న ఆ సభ్యులు నేరం చేసినట్టు కాదని, సభలో వారి ప్రవర్తనపై నిర్ణయం తీసుకునే అధికారం ఆ సభకు మాత్రమే ఉందని సుప్రీం ధర్మాసనం నాడు అభిప్రాయ పడింది. నేడు ఆ తీర్పుని పూర్వ పక్షం చేస్తూ వెలువరించిన తీర్పు ఒక మంచి పరిణామం. చట్ట సభల్లో సభ్యులు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలపడానికి మాత్రమే ప్రత్యేక రక్షణ. కానీ అదే అభిప్రాయం లేదా ప్రశ్న లేదా ఓటు అవినీతికి పాల్పడి వెలువరిస్తే, వ్యవస్థ ఆ అవినీతిపై తీసుకునే చట్టబద్ధమైన చర్యల నుండి ఎలాంటి మినహాయింపులు లేవు. అందరి తో సమానమే. ఈ తీర్పు ఆరోగ్యకరమైన పార్లమెంటరీ సంప్రదాయాలకు ఊతమిస్తుందని నమ్మకం.

**- డి.వి.జి. శంకరరావు,**
**కామాక్షినగర్, విజయనగరం.**

## ప్రాధాన్యతలు ప్రధానం

రక్షిత నీరు అందించడంలో వైసిపి ప్రభుత్వ వైఫల్యానికి గుంటూరులో నమోదైన డయేరియా మరణాలు ఒక ఉదాహరణ. ఉదాహరణకు రక్షిత తాగు నీటిని పొందడం, నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల వల్ల సంభవించే మరణాలను తగ్గించడం పేదరికాన్ని అంతం చేయడంలో భాగమని అనేక విశ్లేషణలు చెబుతున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య లోపం అనేక రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. ఏకంగా నెల్లూరు జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో రోడ్లు దెబ్బ తిని ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ప్రతిపక్షాలు పెద్ద క్యాంపెయిన్ కూడా నిర్వహించాయి. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఇదిలా ఉంటే ఏ బస్ స్టేషనులోనూ పది నిమిషాలు వేచి ఉండే వీలు లేదు. అక్కడి మరుగుదొడ్ల నుండి వెలువడే తీవ్రమైన దుర్వాసన శ్వాసను బయటకు తోసేస్తుంటుంది. రోజువారీ పరిశుభ్రత కార్యక్రమాలకు బాగుపడే సహజసిద్ధ స్థితిని ఆర్టీసీ బస్టాండ్లు పూర్తిగా కోల్పోయాయి. విజయవాడ సిటీ బస్టేషన్ పరిసరాలు రైల్వేస్టేషన్ వద్ద ట్రాకుల మీద కంటే ఎక్కువ దుర్వాసనతో నిండిపోయాయి. కంట్రోలర్లను తొలగించడం వల్ల బస్ స్టేషన్లోకి వచ్చే పోయే ప్రతీ బస్సు వెనుకాల ప్రయాణికులు పరుగెత్తడం కనిపిస్తోంది. కనీసం సమాచారం చెప్పే నాథుడు కరువయ్యాడు. గ్రామీణ ప్రాంతాలలోనూ కనీసం రోగుల కోసం స్వచ్ఛమైన పరిసరాలు, పారిశుధ్యం ఆశించడం నిరాశనే అయింది. చివరకు పారిశ్రామిక ప్రగతి వాడల్లోను సురక్షితమైన పని పరిస్థితులు లేవు. పారిశుధ్యం, రోడ్లు, నీరు, వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలను నమోదు చేస్తున్నాయి. ఈ పరిస్థితులే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశించిన 'రచ్చ బండ'కు ఉన్నతాధికారులు, సలహాదారులు అనుమతి ఇవ్వలేదన్న ఆరోపణలకు ఆస్కారం ఇస్తున్నాయి. పారిశుధ్య లోపానికి సంబంధించిన ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడానికి మెరుగైన పరిశుభ్రతను సాధించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతల్లో లేదన్నది స్పష్టం.

**- ఎన్. కోటేశ్వరరావు,**
**బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్.**

# త్వరలో షెడ్యూల్

- స్వేచ్ఛాయుత ఎన్నికలకు సహకరించండి
- రాజకీయ పార్టీలకు సిఇఓ విజ్ఞప్తి
- బిజెపి మత ప్రచారాన్ని అడ్డుకోవాలని సిపిఎం వినతి

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

ఐదారు రోజుల తరువాత ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైసిపి తరుపున అంకంరెడ్డి నారాయణమూర్తి, తెలుగుదేశం పార్టీ తరుపున ఆలపాటి రాజేంద్రప్రసాద్, బిజెపి తరుపున అన్నపూర్ణ, సిపిఎం తరుపున వై.వెంకటేశ్వరరావు, జె.జయరామ్, కె.హరికిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు అనుసరించాల్సిన విధివిధానాలను వివరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులు నియమావళికి లోబడి ప్రవర్తించాలని, ఎటువంటి కార్యక్రమానికైనా ముందస్తు అనుమతి తప్పనిసరని చెప్పారు. కుల, మత, భాష ప్రాతిపదికన ఓటర్లను ప్రేరేపించడం, ఓట్లు వేయాలని అడగడం పూర్తిగా నిషేధమన్నారు. ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో అభ్యర్థులు, ఏజెంట్లు కార్యకర్తలు రూ.50 వేలకు మించి నగదు, పదివేలకు మించి విలువైన వస్తువులు వాహనాల్లో రవాణా చేయడం నిషేధమని చెప్పారు. ప్రభుత్వ పనిదినాల్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం మూడుగంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. అభ్యర్థులు కేంద్రానికి 100 మీటర్ల దూరంలో వారి వాహనాలు ఆపేయాలని కోరారు. అభ్యర్థితో కలుపుకుని మొత్తం ఐదుగురినే రిటర్నింగ్ ఆఫీసర్ వద్దకు అనుమతిస్తామని చెప్పారు. వ్యయంపైనా నిఘా ఉంటుందని, ప్రతి లోక్‌సభ అభ్యర్థికి రూ.95 లక్షలు, శాసనసభ అభ్యర్థికి రూ.40 లక్షలు వ్యయం చేసేందుకు అనుమతి ఉందని వివరించారు. ఈ వ్యయాన్ని కూడా సభ నిర్వహణ, పోస్టర్లు, వాహనాలు, బ్యానర్లకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసేలా నగదు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు.

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు : సిపిఎం**

మతాన్ని ఎన్నికల్లో ఓట్లకోసం ఉపయోగించకూడదని స్పష్టంగా ఎన్నికల కోడ్ ఆఫ్ కాండక్ట్ చెబుతున్నప్పటికీ బిజెపి రామాలయం ఫొటోలను వినియోగిస్తోందని సిఇఓ దృష్టికి సిపిఎం తీసుకువెళ్లింది రామాలయంతోపాటు, బిజెపి గుర్తు, నాయకులు, అభ్యర్థుల ఫోటోలతో ఎక్కడికక్కడ హోర్డింగులు పెట్టారని, వాటిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం కోరింది. ఈ మేరకు వినతిపత్రాన్ని సమావేశానికి హాజరైన ప్రతినిధులు సిఇఓకు అందజేశారు. బిజెపి తీరు ఎన్నికల నిబంధనలకు పూర్తి విరుద్ధమని వినతిపత్రంలో పేర్కొన్నారు. విగ్రహాలకు ముసుగులు వేస్తున్న నేపథ్యంలో ఇటువంటి హోర్డింగులు పెట్టడం ఖచ్చితంగా ఓటర్లను ప్రలోభపెట్టడమేనని, తక్షణం ఈ హోర్డింగులను తొలగించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికలు పూర్తయ్యే వరకూ మతాన్ని, దేవుళ్లను ఉపయోగించే చర్యలను నిరోధించాలని కోరారు. వీటికి సంబంధించిన అధారాలతో కూడిన ఫోటోలను వినతి పత్రంతో జతపరిచారు. ఎన్నికల విధుల్లో వలంటీర్లను ప్రధాన బాధ్యతల్లో ఉపయోగిస్తున్నారని, ఎన్నికల కమిషనర్, కోర్టు చెప్పినప్పటికీ రాష్ట్ర మంత్రులు బహిరంగ సభల్లో, సమావేశాల్లో వలంటీర్లు వైసిపి గెలుపునకు తోడ్పడాలని వ్యాఖ్యలు చేస్తున్నారని, వారితో రాజకీయ సమావేశాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వలంటీర్లకు తాయిలాలు పంచుతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**కెఎ పాల్ హడావుడి**

గుర్తింపు పొందిన పార్టీలతో ఎన్నికల కమిషన్ జరుపుతున్న సమావేశానికి ప్రజాశాంతి పార్టీ నాయకుడు కెఎ పాల్ వెళ్లారు. సెక్రటేరియట్ ఐదోబ్లాకు వద్ద ఆయనకు అనుమతి లేదని చెప్పడంతో తనను సమావేశం లోపలకు వెళ్లనివ్వాలని అక్కడే కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని అక్కడి నుండి పంపివేశారు.

---

**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/113/2019** **19.01.2024**

**Canara Bank, Hindu High School Campus Branch, Guntur, Guntur District.**
**Versus**
**M/s Paramount Foot Wear & others**

To
**(CD-1) M/s Paramount Foot Wear,** Rep. by its Prop. Sri. Y Sambasiva Rao, S/o Sri. Venkateswara Rao, D No. 4-4-27/5, Kommineni Complex, Ground Floor, Ramannapeta, V line, Guntur-522007.
**(CD-2) Sri Y Sambasiva Rao, S/o Sri. Venkateswara Rao,** Managing Partner, Friends Enclave, Near Bhashyam, Guntur.
**(CD-3) Smt. Y Sudha Rani, W/o Y Sambasiva Rao,** Flat No. T2, Friends Enclave, Inner Ring Road, Guntur.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/841/2019** an amount of **Rs. 2,20,10,007.57 Ps (Rupees two crore twenty lakhs ten thousand seven and fifty seven paisa only)** minus Rs. 25,94,000/- (as per PS Memo, the applicant Bank realized the said amount by sale of Item No. 1, 2 & 6 as per Ex .A. 43 to 45 dated 29.02.2020) along with pendentallite and future interest @10% p.a compounded with monthly rests from 27.08.2019 till realization / date of payment and the costs become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **18.03.2024** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
**16(1)** Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
**16 (2)** Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment

**(Given under my hand and the seal of the Tribunal Visakhapatnam on this day 19th January 2024)**
**(Avasarala Anil), Recovery Officer**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

---

**Aditya Birla Money Ltd.**
Regd. Office: Indian Rayon Compound, Veraval – 362266, Gujarat
CIN -U51501GJ2003PLC065196; Email: care.stocksandsecurities@adityabirlacapital.com
Website: www.adityabirlamoney.com, Tel.:+91-44-49490000 ; Fax: +91-44-28290835
ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

**NOTICE**

Member of Multi Commodity Exchange of India Limited (MCX) Membership No.:28730 Member of National Commodity & Derivatives Exchange Limited (NCDEX) Membership No.: 00158 and Stock Broker SEBI Registration Number: INZ000172636
This is to inform that we have terminated / cancelled the registration of the below mentioned Authorised Person (AP).

| Name of Authorised Person | Trade Name of AP | Address of AP | AP Registration No. |
|---|---|---|---|
| VINNAKOTA INDUNAGARANI | VINNAKOTA INDUNAGARANI | Door No 26 3 33 Nagaram Palem, Guntur Collectorate, Guntur - 522004, Andhra Pradesh | **NCDEX: 123318 MCX: 139479** |

Please note that above mentioned AP is no longer associated with us. Any person henceforth dealing with above mentioned AP should do so at their own risk. Aditya Birla Money Limited shall not be liable for any dealing with her.

**Date: 07.03.2024** **Aditya Birla Money Limited**

---

Mahindra HOME FINANCE

**మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ప్రాంతీయ కార్యాలయం:** ఇంటి నెం.54-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, N.H-5వ రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008

**డిమాండ్ నోటీసు**

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MRHFL) నుండి ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఆర్థిక సహాయం వినియోగించుకున్నారు. రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఆర్థిక సహాయం పొంది ఉన్నప్పటికీ, గడువు తేదీలు ప్రకారం వడ్డీ మరియు అసలు వాయిదాలు తిరిగి చెల్లించుటలో అనేక తప్పిదములు చేసినారని మేము సూచిస్తున్నాము. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వారిచే జారీచేయబడిన ఎస్సెట్ వర్గీకరణకు సంబంధించిన సూచనల ననుసరించి MRHFL పుస్తకములందు ఈ దిగువ తెలిపిన సంబంధిత తేదీన సదరు ఖాతా నిరర్థక ఆస్థి (NPA) గా పరిగణించటమైనది. సెక్యూరిటైజేషన్ మరియు రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్ మెంట్) రూల్స్ -2002 యొక్క 13(2) విభాగం రూలు 3 క్రింద సంక్రమించిన అధికారాలతో MRHFL అధీకృత అధికారి వారు SARFAESI చట్టం-2002 13(2) విభాగం క్రింద ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులును నోటీసులో తెలిపిన బకాయి మొత్తములు తోపాటు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు సందర్భానుసారమైన ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములు లోగా చెల్లించవలసినదిగా క్రింది సూచించిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేయటమైనది.

సదరు నోటీసులు వారి చివరగా తెలిసిన చిరునామాలకు పంపడమైనది మరియు అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన మూలముగా తెలియచేయటమైనది.

**రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా : శ్రీ షేక్ మీరావలి, తండ్రి బుడే సాహెబ్,** ప్లాట్ నెం/ సర్వే నెం.79, బుక్ నెం.14, బాబాయి బొన్సై బిల్డర్ దగ్గర, ఆటోనగర్, మెకానికల్ షెడ్, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణ-500070, **షేక్ హాలీమున్నీసా, భర్త షేక్ మీరావలి,** D.No.6-93, జండాచెట్టు రోడ్డు, పెనమలూరు-521139.

| NPA తేదీ | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి మొత్తము | లోన్ మొత్తము |
|---|---|---|---|
| 08.10.2023 | 26.02.2024 | Rs. 4,24,530.06/- | Rs. 6,41,565.63/- |

**ఆస్తి యొక్క షెడ్యూల్ : ఐటెమ్ నెం.1:** కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు గ్రామం, గ్రామపంచాయతీ మరియు మండలం వద్ద ఉన్న R.S.No: 23/1లో 80 చ.గ.లు లేదా 66.88 చ.మీ.ల స్థలంలో భూమి మరియు భవనంకు హద్దులు: **తూర్పు:** చాగంటి రాఘవలు గారి ఆస్థి, **దక్షిణం:** ఐటెమ్ నెం.2: ఉమ్మడి ఆస్థి, **పడమర:** ప్లాట్ నెం: 12 ఇతరుల ఆస్థి, **ఉత్తరం:** విక్రేత ఆస్థిని ఇతరులకు విక్రయించారు. **ఐటెమ్ నెం.2** : 38.6 చ.గ.ల స్థలంలో ½ వాటా 19.3 చ.గ.ల స్థలం, **తూర్పు:** పంచాయతీ బజార్, **దక్షిణం:** ఇతరుల ఆస్థి, **పడమర:** ప్లాట్ నెం: 12 ఇతరుల ఆస్థి, **ఉత్తరం:** ఐటెమ్ నెం.1: ఆస్థి, (దరఖాస్తుదారుడు పైన పేర్కొన్న రెండు ఐటెమ్స్ 99.3 చ.గ.లు లేదా 83.02 చ.మీ.ల స్థలం కలిగి ఉన్నారు)

పైన చెప్పిన పరిస్థితుల దృష్ట్యా, రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదావారి హామీదారులకు(ఎక్కడ వర్తిస్తే అక్కడ) ఈ నోటీసు మూలముగా తెలియ చేయునది ఏమనగా పైన తెలిపిన బకాయి మొత్తములు భవిష్యత్తు వడ్డీ తోపాటు మరియు వర్తించు చార్జీలు ఈ ప్రకటన ప్రచురించిన 60 దినములు లోగా చెల్లించవలసినదిగాను మరియు అట్లుచేయనిచో 60 దినముల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు-2002 యొక్క 13 (4) విభాగం పరిధిలో మరియు వర్తించే రూల్స్ క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారులు యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత పరచుకునే చర్యలు చేపట్టబడతాయని సూచించటమైనది.

సెక్యూర్డ్ క్రెడిటర్ వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా, సదరు చట్టం 13 (13) విభాగం పరిధిలో రుణగ్రహీత ఈ నోటీసులో తెలిపిన అతని యొక్క సెక్యూర్డ్ ఆస్తులు అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా బదిలీ చేయుటకు వీలులేదని దయచేసి గమనించగలరు.

**అగ్రిమెంట్ నెం. /ఫిన్ ఐడి : XSEMVJW0059219/714086**

**తేదీ : 08.03.2024** **సం /- అధీకృత అధికారి**
**ప్రదేశం : విజయవాడ** **M/S. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

---

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
**సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-1-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.**

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** M/s **ఉమా శ్రీ అసోసియేట్స్, పార్టనర్లు: చుక్కపల్లి శ్రీరామ్ మరియు చుక్కపల్లి ఉమారాణి** వారిని నోటీసులో ఉదహరించబడిన తేది. 01.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి (ప్రిన్సిపల్+వడ్డీ) క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం. 05224011000933 మరియు కరెంట్ అకౌంట్ నెం. 05221132000424 క్రింద **రూ. 25,98,570.95 (అక్షరాల ఇరవై ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల డబ్బై రూపాయలు మరియు తొంభై ఐదు పైసలు)** + తేది. 01.12.2023 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది / నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **01.12.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** (తేది. 23.10.2023న నిరర్థక ఖాతాగా పరిగణించబడింది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **02-03-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి తేది. 01.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి **మొత్తం రూ. 25,98,570.95 (అక్షరాల ఇరవై ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల డబ్బై రూపాయలు మరియు తొంభై ఐదు పైసలు)** + తేది. 01.12.2023 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**తనఖాపెట్టిన ఆస్తి వివరములు:**

**1. శ్రీ చుక్కపల్లి శ్రీరామ్ పేరున గల ఆస్తి:** గుంటూరు జిల్లా, తెనాలి వెస్ట్, కంచర్లపాలెం, కాతేవరం గ్రామం, పాత డి.నెం. 12-16, క్రొత్త డి.నెం: 1-145, అసెస్‌మెంట్ నెం.153, డి.నెం.474/4 (పాతది) కలిగిన **265.27 చ॥గ॥ రెసిడెన్షియల్ స్థలంతో అందులోని ఎమ్‌టిసి డాబా ఇల్లు యావత్తు. బిల్డింగ్‌కు హద్దులు:** తూర్పు: కొడాలి సింధూర గారు చుక్కపల్లి శ్రీరామ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తి – 49.0 అ॥, దక్షిణం: పంచాయతీ బజారుకు అనుకొని ఉన్న ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ – 50.0 అ॥, పడమర: పంచాయతీ బజారుకు అనుకొని ఉన్న ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ – 46.6 అ॥, ఉత్తరం: కడియాల వెంకటరావు ఆస్తికు అనుకొని ఉన్న ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ – 50.0 అ॥.
**2. శ్రీ చుక్కపల్లి శ్రీరామ్ పేరున గల ఆస్తి:** గుంటూరు జిల్లా, తెనాలి వెస్ట్, కంచర్లపాలెం, కాతేవరం గ్రామం, పాత డి.నెం. 12-16, క్రొత్త డి.నెం: 1-145, అసెస్‌మెంట్ నెం.153, డి.నెం.474/4 (పాతది) కలిగిన **219.44 చ॥గ॥ రెసిడెన్షియల్ స్థలంతో అందులోని ఎమ్‌టిసి డాబా ఇల్లు యావత్తు. బిల్డింగ్‌కు హద్దులు:** తూర్పు: పంచాయతీ బజారుకు అనుకొని ఉన్న ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ – 51.0 అ॥, దక్షిణం: పంచాయతీ బజారుకు అనుకొని ఉన్న ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ – 42.0 అ॥, పడమర: చుక్కపల్లి శేషుమాంబ గారు చుక్కపల్లి శ్రీరామ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తి – 49.0 అ॥, ఉత్తరం: కడియాల వెంకటరావు ఆస్తికు అనుకొని ఉన్న ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ – 37 అ॥.

**తేది: 02.03.2024** **సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**ప్రదేశం: విశాఖపట్నం** **పంజాబ్ నేషనల్ బ్యాంక్**

---

**భౌతిక స్వాధీనతా ప్రకటన**

ICICI Bank

**బ్రాంచ్ ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

**ఏదైతే,**
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్ | ఆస్తి వివరణ/ భౌతికంగా స్వాధీనతా తేది | డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.) | బ్రాంచ్ పేరు |
|---|---|---|---|---|
| 1. | నరసింహారావు మారెళ్ల/ దీపాలి నాయుడు కొంకిపూడి/ LBBNG00005131650/ LBVJW00001748345 | నున్నతెనూర్:293 గ్రామపంచాయితీ, విజయవాడ, నున్న-521212 లోని ఆర్.ఎస్.నెం.758/2 (పి), మహేశ్వరి టవర్స్, నాల్గవ అంతస్తు లోని ఎఫ్ఎఫ్ఎ, 1017చ.అ.ల ఆస్తి మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించిన విధంగా. ఉత్తరం:ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు:ఉమ్మడి కారిడార్ మరియు ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్ బి/ భౌతిక స్వాధీనతా తేది: 04.03.2024 | 23.07.2021 Rs. 14,61,854.00/- | విజయవాడ |

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

**తేది: మార్చ్ 07, 2024** **అధీకృత అధికారి**
**ప్రదేశం: విజయవాడ** **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్**

---

Chola
Enter a better life

**చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీసు: "చోలా క్రెస్ట్", సి54&55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600032.

**స్వాధీనతా ప్రకటన** (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించమని రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు కాలమ్‌ను (డి)లో సూచించిన బాకీపడిన మొత్తాలను దానిపై వడ్డీని తిరిగిచెల్లించమని కాలమ్(సి)లో పేర్కొన్న తేదీలపై కాలమ్ (బి) లో సూచించిన పేరుగల వారిని కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ కాలమ్ (ఎఫ్)లో పేర్కొన్న సంబంధిత తీదీలలో కాలమ్ (ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టిన ఆస్తులనుస్వాధీనంలోకి తీసుకున్నారు. సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) నియమాలను రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు. ప్రధానంగా పై పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, కాలమ్ (ఇ) పేర్కొన్న ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి కాలమ్ (డి)లో పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

| క్ర. సం. | రుణగ్రహీతల పేరు మరియు చిరునామా & రుణ ఖాతా నెంబరు | డిమాండ్ నోటీసు తేది | బాకీపడిన మొత్తం | ఆస్తి వివరాలు | స్వాధీనత తేది |
|---|---|---|---|---|---|
| (a) | (b) | (c) | (d) | (e) | (f) |
| 1. | 1. మెసర్స్ శ్రీ మణికంఠ సీ ఫుడ్స్, 2. శ్రీ పీత శ్రీనివాసరావు 3. శ్రీమతి పీత కనగదుర్గ రుణ ఖాతా నెం: TL01BZA00000042833 | 11.12.2023 | 11-12-2023 నాటికి రూ. 94,99,807/- మరియు దానిపై వడ్డీ. | 30వ బ్లాక్, 5వ వార్డు, రేపల్లె మున్సిపల్, రేపల్లె సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మరియు బాపట్ల జిల్లాలోని డోర్ నెం.5-30-128/1, అసెస్‌మెంట్ నెం.1026009029 గల రేపల్లె యొక్క డోర్ నెం.1/6 & 1/7లోని ఈస్‌మెంట్ యొక్క అన్ని హక్కులతో ఆర్‌సిసి రూఫ్డ్ నివాసిత బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లింత్ ఏరియా 1340చ.అ.ల)తోసహా 249చ.గ.లు లేదా 209. 165చ.మీ.ల విస్తీర్ణపు స్థలం మరియు బిల్డింగ్ మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం:బొర్రా మాదవరావు ఆస్తి-64.2 అలు, దక్షిణం: మునగాల యోగవెంకట శివప్రసాద్-60.8 అ.ల ఆస్తి, తూర్పు: కొల్లి పావని ఆస్తి-36అ.లు మరియు పడమర: రోడ్డు-36 అ.లు. | 06.03.2024 |

**తేది: 08-03-2024** **అధీకృత అధికారి,**
**ప్రదేశం: రేపల్లె, గుంటూరు** **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

---

**ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**
ఆప్కే ఉమీద్ కా ఖాతా
(షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)
జోనల్ ఆఫీస్: 07-01-58, కాన్కోర్స్ హౌస్, లాల్‌బంగ్లా ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500012.
రిజిష్టర్డు ఆఫీస్: ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఎయిర్‌పోర్ట్‌రోడ్), సెహ్మల్‌పూర్, కాజీసరాయ్, హర్హువా,వారణాసి, ఉ.ప్ర-221105

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీతలు/లు ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ నుండి పొందిన రుణ సదుపాయానికి సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించడంలో డిఫాల్ట్ చెందినారు మరియు రుణాన్ని నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ (సెక్యూరిటి) ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) కింద వారు బ్యాంక్‌కు అందించిన వారి చివరి చిరునామా/లపై నోటీసులు జారీ చేయబడ్డాయి, దానికి అదనంగా దిగువపేర్కొన్న రుణగ్రహీతల సమాచారం నిమిత్తం, ఈబహిరంగ ప్రకటన ద్వారా రుణగ్రహీతలకు తెలియ జేయబడుతోంది.

| క్ర. సం | బ్రాంచ్ పేరు | ఖాతా పేరు | ఆస్తి యొక్క రుణగ్రహీతల పేరు | ఎన్.పి.ఏ తేది | డిమాండ్ నోటీసు తేది నాటికి బాకీ ఉన్న మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ | 1542140000006297 | గోలె ఉదయభాను తండ్రి అనిల్ కుమార్, గోలె రక్షితబాబు తండ్రి అనిల్ కుమార్ & గోలె జోజి మేరిమ్మ భర్త అనిల్ కుమార్ | 03/09/2023 | ₹ 4,75,454/- |

**ఆస్తి వివరములు :** శ్రీ కోటం వినోద్ కుమార్ రెడ్డి, తండ్రి : రమణారెడ్డి గారి పేరిట కృష్ణా జిల్లా, విజయవాడ, గూడవల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, డి.నెం. 2-136 వద్ద అవిభక్త వాటా 54.25 చ॥గ॥లతో కలిపి 1923 చ॥గ॥ విస్తీర్ణంలో నిర్మించిన సాయి నివాస్ అపార్ట్‌మెంట్ నందు మూడవ అంతస్తులో 1022 చ॥అ॥ ప్లింత్ ఏరియా విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 406. **ఆస్తి / ఫ్లాట్ కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **ఉత్తరం :** శూన్యాకాశము మరియు లిఫ్ట్.
రిజర్వు ధర : రూ. 22,50,000/- ధరావత్తు : రూ. 2,25,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 22,500/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. **అధీకృత అధికారి** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు మొబైల్ నెం. **8867673939, MailID: ubin0811939@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు**
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్ట 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.
తేది : 06-03-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : తాడిగడప యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచి



ఇండియన్ బ్యాంక్ (इलाहाबाद ALLAHABAD)
గాంధీనగర్ బ్రాంచి : డి.నెం. 26-2-44, నూతన్ టవర్స్, ఆంధ్రరత్న రోడ్డు, గాంధీనగర్, విజయవాడ - 520003

**స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" (రూల్ 6(2) & 8 (6) కి గాను నిబంధనతో చూచుట)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్ వారికి **శ్రీ మంచికలపూడి శ్రీను** తండ్రి : శ్రీ రామారావు & **శ్రీమతి మంచికలపూడి అనిత,** భర్త : శ్రీ మంచికలపూడి శ్రీను గార్లు ది. 18-07-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ. 36,85,223/- (అక్షరాల ముప్ఫై ఆరు లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే)** (ది : 18-07-2023 నాడు డిమాండ్ నోటీసు ఇచ్చినప్పటికీ చెల్లింపుచేయుటలో ఋణగ్రహీత విఫలమైనారు) తదుపరి వడ్డీ,కాస్టులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాసులను **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతిపై తేది **26-03-2024**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) అయిన **1) శ్రీ మంచికలపూడి శ్రీను,** తండ్రి : శ్రీ రామారావు, డి.నెం. 36-8-46/1, నెహ్రూ నగర్, బిఖామచి సెంటర్, లబ్బీపేట, మొఘల్‌రాజపురం, విజయవాడ - 520010. ఎన్‌టిఆర్ జిల్లా (ఏపి). **2) శ్రీ మంచికలపూడి శ్రీను,** తండ్రి : శ్రీ రామారావు, ఫ్లాట్ నెం. 2, వార్డు నెం. 57, బ్లాక్ నెం. 6, వెంకట సాయి ఎన్‌క్లేవ్, 2-బిహెచ్‌కె, మూడవ అంతస్తు, డి.నెం. 57-6-2, ఆర్.ఎస్.నెం. 109/1, 110/11, పాత పోస్టాఫీస్ రోడ్డు, పటమట, విజయవాడ - 520010, ఎన్‌టిఆర్ జిల్లా, (ఏ.పి). **కో-అప్లికెంట్ : 1) శ్రీమతి మంచికలపూడి అనిత,** భర్త : శ్రీ మంచికలపూడి శ్రీను, డి.నెం. 36-8-46/1, నెహ్రూ నగర్, బిఖామచి సెంటర్, లబ్బీపేట, మొఘల్‌రాజపురం, విజయవాడ - 520010. ఎన్‌టిఆర్ జిల్లా (ఏపి). **2) శ్రీమతి మంచికలపూడి అనిత,** భర్త : శ్రీ మంచికలపూడి శ్రీను, ఫ్లాట్ నెం. 2, వార్డు నెం. 57, బ్లాక్ నెం. 6, వెంకట సాయి ఎన్‌క్లేవ్, 2-బిహెచ్‌కె, మూడవ అంతస్తు, డి.నెం. 57-6-2, ఆర్.ఎస్.నెం. 109/1, 110/11, పాత పోస్టాఫీస్ రోడ్డు, పటమట, విజయవాడ - 520010, ఎన్‌టిఆర్ జిల్లా, (ఏ.పి).

ఈ వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తియొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడినవి.

**స్థిరాస్తి వివరములు**
**షెడ్యూల్-ఎ :** కృష్ణా జిల్లా (ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లా), విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, పటమట ఎస్.ఆర్.ఓ, విజయవాడ టౌన్, విజయవాడ -10, పటమట, పాత పోస్టాఫీస్ రోడ్డు, పటమట గ్రామం, ఆర్.ఎస్.నెం. 109/1, సబ్ డివిజన్ ఆర్.ఎస్.నెం. 109/1బి, 110/11 వద్ద 804.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం :** నల్లూరి చక్రధరరావు గారి ఆస్తి, **పడమర :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **ఉత్తరం :** నల్లూరి సుధారాణి గారి ఆస్తి. **పై నాలుగు సరిహద్దుల మధ్య 804.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి 1/16వ వంతు అవిభక్త జాయింట్ షేర్ అనగా 50.24 చ॥గ॥లు లేదా 42.01 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము** మరియు
**షెడ్యూల్-బి :** పైన తెల్పిన షెడ్యూల్-ఎ ఆస్తి, పాత అసిస్‌మెంట్ నెం. 35653/14, తర్వాత అసిస్‌మెంట్ నెం. 274764, ప్రజెంట్ అసిస్‌మెంట్ నెం. 1073138554, డోర్ నెం. 57-6-2 వద్ద నిర్మించిన 'వెంకట సాయి ఎన్‌క్లేవ్' నందు మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 2కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** బాల్కనీ, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** బాల్కనీ.

| | |
|---|---|
| ఇంతకముందు తాకట్టు రుణభారాలు : లేవు | రిజర్వుధర : రూ. 40,11,000/- |
| ధరావత్తు : 4,12,000/- | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/- |
| ఈ-వేలం తేది మరియు సమయం : 26-03-2024 - ఉ. 11 గం. నుండి సా. 4 గం.లకు | |
| ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6814625493 | |

బిడ్డరు దారులు సంబంధిత సర్వీసు ప్రొవైడర్ MSTC Ltd వారి వెబ్‌సైట్‌ను సందర్శించి (www.mstcecommerce.com) వేలం నందు పాల్గొనదలచినవారు టెక్నికల్ సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ వారి నెంబరు 033-22901004 మరియు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లు సర్వీసు ప్రొవైడర్లు హెల్ప్‌డెస్క్ నందు అందుబాటులో కలవు. రిజిస్ట్రేషన్‌సౌలభ్యం కొరకు MSTC Ltd Mail ID : ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్థితిని తెలుసుకొనుటకు ఈ క్రింది Email ID : ibapifin@mstcecommerce.com వారిని సంప్రదించగలరు.

ఆస్తి వివరాలు, ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు https://ibapi.in ను సంప్రదించవలసిన వారు మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు : 18001025026, 011-41106131.

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబరు ఉపయోగించి వెబ్‌సైట్ https://ibapi.in మరియు www.mstcecommerce.com నందు సంప్రదించగలరు.
తేది : 07-03-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ఇండియన్ బ్యాంక్

# సందేశ్ ఖలీ బాధితులకు న్యాయం చేయండి!

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్
- తృణమూల్, బిజెపి పోషించిన గ్యాంగ్ లీడరే షాజహాన్
- వ్యకాస ప్రధానకార్యదర్శి బి వెంకట్ విమర్శ

తృణమూల్ కాంగ్రెస్, బిజెపి అరాచక దాడులకు గురైన బాధితులకు, వారికి అండగా నిలిచిన సిపిఎం మాజీ ఎమ్మెల్యే సర్దార్‌ను సన్మానిస్తున్న వ్యకాస నాయకులు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పర్గణ జిల్లాలో సందేశ్ ఖలీ ప్రాంతం అరాచక శక్తులకు కేంద్రంగా మారిందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. సందేశ్ ఖలీ ప్రాంతంలో అరాచకాలకు గురైన గిరిజన ప్రజలను విచారించి వారి బాధలను పరిశీలించి వారికి మనోధైర్యం కల్పించేందుకు వెళ్లిన వ్యవసాయ కార్మిక సంఘం బృందంలో వెంకట్‌తోపాటు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు తుషార్ ఘోష్, అమియా పాత్ర తదితరులు ఉన్నారు. ఈ బృందం ముందు బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. 2011 నుంచి సందేశ్ ఖలీ ప్రాంతంలో నిరుపేద గిరిజనులు ఎదుర్కొంటున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని తెలిపారు. ఆ ప్రాంతంలోని ఐదు పంచాయతీలను 2011 నాటికి లెఫ్ట్ ఫ్రంట్ గెలిచిందని, తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం నామినేషన్ వేసే అవకాశం కూడా లేకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని వారు తెలిపారు. ఈ అరాచక గుంపులకు వ్యతిరేకంగా పోరాడుతున్న మాజీ శాసన సభ్యులు, గిరిజన ప్రజల నేత నిరాపత్ సర్దార్‌కు, వారి బృందానికి అభినందనలు తెలియజేసే కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం బుధ, గురువారాల్లో కోల్‌కతాలో నిర్వహించింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మమతా బెనర్జీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు సృష్టించిన అరాచక గ్యాంగులు బెంగాల్ రాష్ట్రం అంతా అకృత్యాలకు తెగబడుతున్నాయని అన్నారు. గత వామపక్ష ప్రభుత్వం పేదలకు భూములు పంచి వారి జీవితాలకు, భవిష్యత్తుకు భద్రతను కల్పించగా, మమత అధికారంలోకి రాగానే అరాచక శక్తుల చేతుల్లోకి అధికారం చేరిందని, కేంద్రంలోని బిజెపి అండదండలతో విచ్చలవిడి భూ ఆక్రమణలు, కబ్జాలకు టిఎంసి పార్టీ నేతలు తెగబడ్డారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ కబ్జాలను అడ్డుకున్న వారిపై దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండ సాగించారని, వారి అరాచకాలను ప్రశ్నించిన మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఇటువంటి అరాచక గుంపును ఆసరా చేసుకుని ఎన్నికల్లో లబ్ధి పొందే దాని కోసం ఇటు తృణమూల్ కాంగ్రెస్, అటు బిజెపి ప్రభుత్వాలు చట్టపట్టాలేసుకుని సాగాయని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల దగ్గర పడుతున్న స్థితిలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం బిజెపి, టిఎంసి ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలోని తృణమూల్ కాంగ్రెస్ ఈ అరాచకాలకు పాల్పడుతున్న షేక్ షాజహాన్‌ను నిలువరించేందుకు కానీ, అరెస్టు చేసేదానికి కానీ ఎటువంటి ప్రయత్నం చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టులు తీవ్రంగా మందలించి, హెచ్చరించిన తర్వాత మాత్రమే ఆ నిందితున్ని అరెస్ట్ చేయటం, కేసును సిబిఐకి అప్పగించడం జరిగిందని అన్నారు. దోషులను అరెస్టు చేయడం చేతగాని ప్రభుత్వం వారి దౌర్జన్యాలను అడ్డుకుంటున్న గిరిజన నేత, మాజీ శాసనసభ్యులు నిరాఫర్ సర్దారుపై భౌతికదాడులు చేసి అక్రమంగా అరెస్టు చేసి బెయిల్ కూడా రాకుండా అమానుషంగా 20 రోజులపాటు జైల్లో నిర్బంధించారని అన్నారు. ఈ చర్యలను తీవ్రంగా పరిగణిస్తూ సుప్రీంకోర్టు టిఎంసి ప్రభుత్వానికి చివాట్లు పెట్టిన తర్వాతనే నీరా సర్దార్ని విడుదల చేయడం, అరాచక గ్యాంగ్ లీడర్ షాజహాన్ అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. సందేశ్ ఖలీలో జరుగుతున్న ఈ అరాచకాలను వాటిని ఎదుర్కొంటున్న పేదలను ఆసరా చేసుకుని, అల్లర్లను మరింత పెంచి బెంగాల్లో హిందూమత ఉన్మాదాన్ని రగిలించేందుకు బిజెపి కుట్రలు, కుయుక్తులకు పాల్పడుతున్నదని అన్నారు.

బిజెపి ఉన్మాద చర్యలను బెంగాల్ ప్రజలు హర్షించరని, కచ్చితంగా తిప్పి కొడతారని ఆయన అన్నారు. బెంగాల్ ప్రజలు ప్రజాస్వామిక వాదులని, బిజెపి, తృణమూల్ అరాచకాలు ఎదురొడ్డి ప్రజాస్వామ్య వాతావరణాన్ని పరిరక్షించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య వాతావరణం కోసం పోరాడుతున్న బాధితులకు అండగా వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతంగా రాష్ట్రవ్యాప్త ప్రచారం చేయబోనుకున్నదని అన్నారు. 25 లక్షల మంది ప్రజలను కలవాలని, గ్రామ గ్రామాన జనరల్ బాడీ సమావేశాలు జరపాలని, బాధితులకు అండగా ప్రజాతంత్ర వాదులందరినీ సమీకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## కోర్టు ఆదేశాలను ఎస్‌బిఐ పాటించాల్సిందే

- నిరసనలకు సిపిఎం పొలిట్‌బ్యూరో పిలుపు

**న్యూఢిల్లీ :** ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలను ఎస్‌బిఐ పాటించాల్సిందేనని సిపిఎం డిమాండ్ చేసింది. పార్టీ పొలిట్‌బ్యూరో గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేస్తూ, మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి ఎన్నికలు అయ్యేదాకా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించకుండా నాన్చాలని ఎస్‌బిఐ చూస్తోందని, దీనికి వ్యతిరేకంగా ఎస్‌బిఐల ఎదుట నిరసనలు తెలపాలని పొలిట్‌బ్యూరో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెబుతూ, ఆ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటినీ మార్చి 6లోగా ఎన్నికల కమిషన్‌కు అందచేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ విఫలమైంది. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్‌బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసింది. ఆ వివరాలను వెల్లడించడానికి బదులు ఎస్‌బిఐ, గడువు ముగుస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించింది. జూన్ 30కల్లా మొత్తంగా కోరిన సమాచారమంతా అందచేస్తామని తెలిపింది. అంటే ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా వుండేందుకు పన్నాగం పన్నినట్లు స్పష్టమవుతోందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. తన కార్యకలాపాలన్నింటినీ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్ది రోజుల్లో పొందుపరిచి ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఒత్తిళ్ళ కారణంగానే ఎస్‌బిఐ సహించరాని ఈ వైఖరి తీసుకుని వుండవచ్చని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్‌బిఐ అందచేసేలా సుప్రీం కోర్టు చర్యలు తీసుకోవాలని కోరింది.

## 'ఉజ్వల' లబ్ధిదారులకు రాయితీ పొడిగింపు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

'ఉజ్వల' లబ్ధిదారులకు వంట గ్యాస్ సిలిండర్‌పై ఇస్తున్న రాయితీ గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఒక్కో సిలిండర్‌పై ప్రస్తుతం ఇస్తున్న రూ.300 సబ్సిడీని ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికీ కూడా వర్తింపజేయనున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన గురువారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఏడాదికి 12 సిలిండర్ల వరకు ఈ రాయితీ లభిస్తుందన్నారు. ఇందుకోసం రూ.12 వేల కోట్ల వెచ్చించాల్సివుంటుందని మంత్రి తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వంట గ్యాస్‌తో సహా పెట్రోలు, డీజిల్ ధరలనూ పదేపదే పెంచుతూ ప్రజలపై పెనుభారం మోపిన సంగతి తెలిసిందే. ధరాఘాతంపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో తక్కువ మంది లబ్ధిదారులంటే 'ఉజ్వల' పథకం సిలిండర్‌కు రాయితీ ధర ప్రకటించి బిజెపి సర్కార్ గొప్పలు ప్రచారం చేసుకుంటోంది. కాగా ఉత్తర పూర్వ పరివర్తన పారిశ్రామికీకరణ పథకానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి గోయల్ చెప్పారు. ఈ పథకం కింద పదేళ్ల పాటు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్యం ప్రతిపాదనలను ఆమోదించిందన్నారు. మొత్తం రూ.10,037 కోట్లతో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

**ముడి జూట్‌కు కనీస మద్దతు ధర**

2024-25 సీజన్ కోసం ముడి జూట్‌కు కనీస మద్దతు ధరలకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపినట్లు కూడా మంత్రి గోయల్ వెల్లడించారు. 2024-25 సీజన్‌లో రా జూట్ ఎంఎస్‌పి (టిడిఎన్-3 మునుపటి టిడి-5 గ్రేడ్‌కి సమానం) క్వింటాల్‌కు రూ.5,335గా నిర్ణయించిందన్నారు. కమీషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ (సిఎసిపి) సిఫార్సుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనివల్ల దాదాపు 1.65 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని అన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఎంఎస్‌పికి చట్టబద్ధత

- రాహుల్ గాంధీ

**జైపూర్ :** త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఖాళీగా ఉన్న 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, గ్రాడ్యుయేషన్ తరువాత యువకులకు ఒక ఏడాది అప్రెంటిస్‌షిప్‌లో రూ. లక్ష వరకూ చెల్లిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కల్పించేలా చట్టం తీసుకొస్తామన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాజస్థాన్‌లోని బనస్వరా వద్ద జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ రాహుల్ ఈ హామీలు ఇచ్చారు. యువతకు 'ఐదు న్యాయాలు' చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేయడం, శాశ్వత ఉద్యోగాలు, నియామక పరీక్ష పత్రాల లీక్‌లు లేకుండా చూడ్డం, గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, 40 ఏళ్ల లోపు యువకులకు స్టార్టప్ ఫండ్ అనే వాగ్దానాలు చేశారు. అలాగే వాగ్దానాలను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కూడా పొందుపరుస్తామని రాహుల్ స్పష్టం చేశారు. అలాగే కుల గణన చేయాల్సిన అవసరాన్ని రాహుల్‌గాంధీ మరోసారి ప్రస్తావించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేస్తామని హామీ ఇచ్చారు. కాగా, భారత్ జోడో న్యాయ్ యాత్ర గురువారంతో గుజరాత్‌లోకి ప్రవేశించింది. దహోద్ జిల్లాలోని జాలోద్ పట్టణంలోకి చేరడంతో గుజరాత్‌లోకి యాత్ర ప్రవేశించినట్లయింది. ఇక్కడ జరిగిన సభలో కూడా మాట్లాడుతూ రాహుల్ బిజెపిపై విమర్శలు గుప్పించారు.

## ఉగ్రవాదిగా మహమ్మద్ ఖాసీం గుజ్జార్

**న్యూఢిల్లీ :** జమ్ముకాశ్మీర్‌లోని రెసా పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాసీం గుజ్జార్‌ను ఉగ్రవాదిగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. గుజ్జార్ లష్కరే తోయిబా సభ్యుడని, అందుకే ఉపా కింద ఉగ్రవాదిగా గుర్తించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.

# సమాన పనికి సమాన వేతనం ఏది?

- జీతాల్లో భారీ వ్యత్యాసాలు
- యాజమాన్యాలతో చర్చించడంలోనూ సమస్యలే
- పని ప్రదేశంలో లింగ వివక్ష
- మహిళా ఉద్యోగులపై క్రిసిల్, డిబిఎస్ సర్వే

**న్యూఢిల్లీ :** 'సమాన పనికి సమాన వేతనం' అనే సిద్ధాంతం మహిళలకు వర్తించడం లేదు. పురుషులతో సమానంగా వారు విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ జీతాలు మాత్రం తక్కువగానే ఉంటున్నాయి. ఉద్యోగాలు చేస్తున్న మహిళల్లో 23% మంది ఇలా తక్కువ జీతాలతో సరిపెట్టుకుంటున్నారు. 16% మంది మహిళా ఉద్యోగులు వివక్షను ఎదుర్కొంటున్నారు. రేటింగ్ సంస్థ క్రిసిల్, డీబీఎస్ బ్యాంక్ ఇండియా నిర్వహించిన సర్వే ప్రకారం 69% మహిళా ఉద్యోగులు ప్రధానంగా మెరుగైన జీతాన్ని, కెరీర్‌లో ఉన్నతిని కోరుకుంటున్నారు. స్వయం ఉపాధి పొందుతున్న మహిళల్లో 42% మంది స్వతంత్రతకు, అనుకూలమైన పనిగంటలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఆసక్తికరమైన విషయమేమంటే కేంద్ర కార్యాలయాల్లో కాకుండా బ్రాంచీలలో పనిచేయడానికి మహిళా ఉద్యోగులు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కేవలం 3 శాతం మంది మాత్రమే బ్రాంచి కార్యాలయాల్లో పనిని కోరుకుంటున్నారు. ఇక స్వయం ఉపాధి పొందుతున్న మహిళల విషయానికి వస్తే సంపదను పెంచుకోవడం, వ్యాపారంలో పురోభివృద్ధి సాధించడంపై ఆసక్తిని కనబరుస్తున్నారు. దేశంలోని పది నగరాల్లో పనిచేస్తున్న 800 మంది మహిళా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వారిని ఇంటర్వ్యూ చేసి ఈ సర్వేను రూపొందించారు.

**వేతనాలలో తేడాలు**

పురుష, మహిళా ఉద్యోగుల మధ్య వేతన వ్యత్యాసం ఎక్కువగానే ఉంది. రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వార్షిక వేతనం తీసుకుంటున్న పురుష, మహిళా ఉద్యోగుల మధ్య వేతన వ్యత్యాసం 18 శాతం ఉంటోంది. అదే రూ.41 లక్షల నుండి రూ.55 లక్షల వరకూ వార్షిక వేతనం తీసుకుంటున్న వారి మధ్య వేతన వ్యత్యాసం 30 శాతంగా ఉంది. పని ప్రదేశంలో కూడా లింగ వివక్ష కన్పిస్తోంది. రూ.41-55 లక్షల మధ్య వార్షిక వేతనం తీసుకుంటున్న మహిళా ఉద్యోగుల్లో 30 శాతం మంది వరకూ తాము లింగ వివక్షను ఎదుర్కొన్నామని తెలిపారు. రూ.10-25 లక్షల వార్షిక వేతనం అందుకుంటున్న మహిళా ఉద్యోగుల్లో మాత్రం 12 శాతం మంది మాత్రమే ఈ రకమైన వివక్షకు గురవుతున్నారు.

**'జీతాల' సమస్యలు**

మెట్రో నగరాల్లో పనిచేస్తున్న 42 శాతం మహిళా ఉద్యోగులు తమ యాజమాన్యాలతో జీతాల గురించి చర్చించే సమయంలో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తోంది. అయితే తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో వారి అనుభవాలు భిన్నంగా ఉన్నాయి.

కొల్‌కతాలో పనిచేస్తున్న 96 శాతం మహిళా ఉద్యోగులు జీతాలపై చర్చించే సమయంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కోవడం లేదు. అహ్మదాబాద్‌లో మాత్రం 33 శాతం మందికి సమస్య ఎదురవుతోంది. చెన్నైలో 77 శాతం మందికి, హైదరాబాద్‌లో 41 శాతం మందికి సవాళ్లు తప్పడం లేదు.

**ఆరోగ్యానికి ప్రాధాన్యత**

ఇక మహిళలకు పని ప్రదేశంలో తగినంత విశ్రాంతిని కల్పించే విధానాలపై పూనేలో 35 శాతం మంది ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో జాతీయ సగటు 5 శాతంగా నమోదైంది. మెట్రో నగరాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు బిజీ షెడ్యూల్ మధ్య కూడా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. గత సంవత్సరం 66 శాతం మంది మహిళా ఉద్యోగులు సమగ్ర ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

**ఖర్చు ఎక్కువే**

మహిళా ఉద్యోగుల్లో కేవలం 32% మంది మాత్రమే వారానికి ఒకసారి బయటికి భోజనానికి వెళుతున్నారు. లేదా ఆహారాన్ని ఆర్డర్ చేస్తున్నారు. మహిళా ఉద్యోగుల్లో 24 శాతం మంది రోజుకు నాలుగు గంటలకు పైగా పాటు ఆఫీసు పనికి దూరంగా ఉంటున్నారు.

వివాహిత ఉద్యోగుల్లో 32 శాతం మంది గత సంవత్సరం 3-5 సార్లు విశ్రాంతి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లారు. అవివాహిత మహిళలతో పోలిస్తే ఇది రెట్టింపుగా ఉంది. సర్వేలో పాల్గొన్న మహిళల్లో దాదాపు సగం మంది (47 శాతం) తమ ఆదాయంలో 70 శాతానికి పైగా ఖర్చు చేస్తున్నారు. వీరిలో 39 శాతం మంది విహార యాత్రలు, షాపింగ్ కోసం తమ వద్ద ఉన్న క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో పాన్-ఇండియా సగటు 33 శాతంగా ఉంది.

## సజీవంగా బయటకు వస్తాననుకోలేదు!

- జైలు నుంచి విడుదల అనంతరం ప్రొఫెసర్ సాయిబాబా
- దారుణ పరిస్థితులు ఎదుర్కొన్నట్లు వెల్లడి

**ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో**

దారుణ పరిస్థితుల మధ్య జైలు జీవితం అనుభవించానని.. చివరకు సజీవంగా బయటకు రావడం ఆశ్చర్యంగా ఉందని ఢిల్లీ విశ్వవిద్యాలయ మాజీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా చెప్పారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో ఆయనపై నమోదైన కేసులో దాదాపు పదేళ్ల పాటు జైలులో ఉన్న ఆయనను నిర్దోషిగా ప్రకటిస్తూ ముంబయి హైకోర్టు తీర్పు వెలువరించిన సంగతి విదితమే. ఈ తీర్పు దరిమిలా ఆయన గురువారం నాడు నాగపూర్ జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం ఆయన మీడియాతో కొద్ది సేపు మాట్లాడారు. జైలులో అత్యంత దయనీమైన పరిస్థితులు ఎదుర్కొన్నట్లు ఆయన తెలిపారు. 'వీల్‌ఛైర్ నుంచి బయటకు కదలలేకపోయా. సొంతగా టాయిలెట్‌కీ వెళ్లలేకపోయా. కనీసం పైకి లేచే పరిస్థితి లేదు. అక్కడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. జీవితం ముందుకు సాగడం కష్టమనిపించింది. కానీ, ఈరోజు సజీవంగా బయటకు రావడం నిజంగా ఆశ్చర్యమే' అని ఆయన అన్నారు. తనపై పెట్టిన కేసు కల్పితమైందన్నారు.

జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే మీడియాతో మాట్లాడేందుకు తొలుత నిరాకరించిన ఆయన.. ఆరోగ్యం ఎంతో క్షీణించిందని, ప్రస్తుతం ఏమీ మాట్లాడలేనన్నారు. మీడియా, న్యాయవాదుల విజ్ఞప్తితో మనసు మార్చుకున్న ఆయన.. జైల్లో తాను అనుభవించిన వేదనను వివరించారు. ఇదే విషయంపై సాయిబాబా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. వాస్తవాలు లేవని రెండుసార్లు ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసినప్పటికీ ఈ కేసును ఎందుకు ఇంతకాలం సాగదీశారని ప్రశ్నించారు. పదేళ్ల జీవితం వథా అయ్యిందని, దాన్ని ఎవరు తిరిగి తెచ్చిస్తారని అన్నారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని, దేశంపై యుద్ధం చేస్తున్నారని ఆరోపిస్తూ సాయిబాబాతో సహా మరో ఐదుగురిని మహారాష్ట్ర పోలీసులు 2014లో అరెస్టు చేయగా.. అప్పుడు రెండేళ్ల పాటు జైలులో ఉన్నారు. ఆ కేసులో బెయిల్‌పై బయటకు వచ్చారు. 2017లో గడ్చిరోలి సెషన్స్ కోర్టు నిందితులందరికీ జీవితఖైదు విధించడంతో మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే విచారణ జరిపిన బాంబే హైకోర్టు.. ఉపా చట్టం కింద ప్రాసిక్యూషన్ చెల్లదంటూ తీర్పు ఇవ్వడంతో ఆయన విడుదలయ్యారు.

## జర్మనీలో స్థంభించిన రైల్వేలు

- వేతనాల పెంపు కోసం కదంతొక్కిన కార్మికులు

**బెర్లిన్ :** జర్మనీలో రెండు రోజుల పాటు రైల్వే వ్యవస్థ మొత్తంగా స్థంభించింది. వేతనాల పెంపు, మెరుగైన పని పరిస్థితులు కావాలని కోరుతూ రెండు రైల్వే యూనియన్లు జిడిఎల్, వర్డి రెండు రోజుల పాటు విధుల బహిష్కరణలకు పిలుపునిచ్చాయి. దీంతో జర్మనీ వ్యాప్తంగా రైల్వే రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇబ్బందులున్నా కార్మికుల న్యాయమైన డిమాండ్లకు లక్షలాది మంది ప్రయాణికులు సహకరించి మద్దతు తెలిపారు. రైలు డ్రైవర్లు సమ్మెకు దిగడంతో దాదాపు 80శాతం దూర ప్రాంతపు రైళ్ళు, ప్రాంతీయ రైళ్ళు, షటిల్ రైళ్ళ సేవలను రద్దు చేశారు. అలాగే వైమానిక సర్వీసులు కూడా దెబ్బతిన్నాయి. జర్మనీ ఎయిర్‌లైన్ లుఫ్తాన్సా సిబ్బంది గురువారం తెల్లవారు జామునుండే సమ్మెకు దిగారు. రోజులకు వెయ్యి వరకు విమానాలు రద్దవుతాయని, దాదాపు 2లక్షల మంది విమాన ప్రయాణికులు ప్రభావితమవుతారని లుఫ్తాన్సా సంస్థ ఈ వారం ప్రారంభంలోనే ప్రకటించింది. సమ్మెతో నగరాల్లో, హైవేలపై ట్రాఫిక్ జామ్ అయింది. షేర్ కార్లు, రెంటల్ కార్లకు కొరత ఏర్పడింది. రోజూ రైళ్ళలో వెళ్ళే ఉద్యోగులు, విద్యార్థులు సమ్మె కారణంగా విధులకు, తరగతులకు హాజరవడానికి పలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. జర్మన్ రైల్ ఆపరేటర్ డాయిష్ బాన్ ట్రెయిన్ డ్రైవర్స్ యూనియన్, లుఫ్తాన్సా గ్రౌండ్ స్టాఫ్‌ల తరపున చర్చలు జరుగుతున్నాయి. వేతనాలను పెంచాలని కోరడంతోపాటూ పని గంటలు తగ్గించాలని కూడా జిడిఎల్ కోరుతోంది. వారానికి 38 నుండి 35గంటలకు తగ్గించాలని ఆ సమయంలో వేతనాల్లో కోత వుండరాదని పేర్కొంటోంది. దీనికి డాయిష్ బాన్ తిరస్కరిస్తోంది. 12.5శాతం వేతనాలు పెంచాలని వెర్డి యూనియన్ కోరుతోంది. ఇటీవల కాలంలో రైలు, వైమానిక, స్థానిక రవాణా రంగాల్లో అనేకసార్లు సమ్మెలు చోటు చేసుకున్నాయి. ఇంకా రాబోయే కాలంలో మరింత ఉధృతమైన కార్యాచరణ వుంటుందని జిడిఎల్ ఇప్పటికే స్పష్టం చేసింది.

## ఎస్‌బిఐ కోర్టు ధిక్కారం

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను కూడా అదే రోజు విచారించాలని ప్రశాంత్ భూషణ్ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌ను కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ దరఖాస్తు నెంబరుతో వివరాలను ఇ-మెయిల్ ద్వారా పంపాలని సూచించారు. 'మీ పిటిషన్‌ను రిజిస్ట్రీ వెరిఫై చేయగానే మీ జూనియర్లు ఇ-మెయిల్ పంపవచ్చు. నేను ఆదేశాలు జారీ చేస్తాను' అని ఆయన తెలిపారు. ఏడీఆర్‌తో పాటు కామన్‌కాజ్ అనే సంస్థ కూడా ఈ పిటిషన్‌లో భాగస్వామి అయింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎడిఆర్ కూడా ఉంది. ఈ పిటిషన్లపై గత నెల 15న సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు వెలువరిస్తూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. బాండ్లు కొనుగోలు చేసిన వారి వివరాలను మార్చి 6 లోగా ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని ఎస్‌బిఐని ఆదేశించింది. ఆ వివరాలను మార్చి 13వ తేదీ లోగా అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని ఎన్నికల కమిషన్‌ను కూడా ఆదేశించింది. ఈ ప్రక్రియ యావత్తూ సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు ముందే పూర్తయితే ఓటర్లు ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంటుంది.

**ఎడిఆర్ పిటిషన్‌లో ఏముంది?**

కోర్టు ఆదేశాలను ఎస్‌బిఐ ఉద్దేశపూర్వకంగానే ధిక్కరించిందని, ఆ బ్యాంకుపై చర్యలు చేపట్టాలని ఎడిఆర్, కామన్‌కాజ్ సంస్థలు తమ పిటిషన్‌లో కోరాయి. పిటిషనర్ల తరపున ప్రశాంత్ భూషణతో పాటు న్యాయవాదులు ఛెరస్ డి సౌజా, నేహా రథి కోర్టుకు హాజరయ్యారు. గడువు పొడిగించాలంటూ ఎస్‌బిఐ సమర్పించిన దరఖాస్తు దురుద్దేశపూరితంగా ఉన్నదని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను విఘాతం కలిగించేందుకు ఆ బ్యాంక్ ప్రయత్నిస్తోందని ఎడిఆర్ పేర్కొంది. ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించేందుకు ఎస్‌బిఐకి మరింత సమయం అవసరం లేదని, ఆ సమాచారాన్ని బహిర్గతం చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఆ బ్యాంకుకు ఉన్నాయని తెలిపింది. ఎన్నికల బాండ్ల నిర్వహణ కోసం ఎస్‌బిఐకి ఇప్పటికే ఐటీ వ్యవస్థ ఉన్నదని గుర్తు చేసింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత అవసరమని ఎడిఆర్ పునరుద్ఘాటించింది. రాజకీయ పార్టీలకు ఎవరు విరాళాలు అందజేశారు, ఎంత మొత్తంలో ఇచ్చారు అనే సమాచారాన్ని తెలుసుకునే ప్రాథమిక హక్కు రాజ్యాంగంలోని 19 (1) (ఏ) ద్వారా ప్రజలకు సంక్రమించిందని వాదించింది. 'వివిధ రాజకీయ పార్టీలకు విరాళాలు అందించిన వారి వివరాలు ఎన్నికల లోగా ప్రజలకు తెలియకుండా ఉంచేందుకు ఎస్‌బిఐ ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తోంది. పైగా బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా, త్వరగా తెలుసుకోవచ్చునంటూ 2019 మార్చి 15న కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌కు ఎస్‌బిఐ వైఖరి భిన్నంగా ఉంది' అని తెలిపింది. మరోవైపు బాండ్ల వివరాలు వెల్లడించేందుకు ఎస్‌బిఐ గడువు కోరడాన్ని ప్రతిపక్షాలతో పాటు బ్యాంక్ ఉద్యోగుల సంఘం కూడా వ్యతిరేకిస్తోంది. రాజకీయ ప్రయోజనాల కోసం బ్యాంకులను ఉపయోగించుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫి) పేర్కొంది. ఈ మేరకు బెఫి కార్యదర్శి ఎస్. సతీష్ రావు ప్రకటన విడుదల చేశారు.

**విరాళాలను ఫ్రీజ్ చేయాలి : ఇఎఎస్ శర్మ**

2017-18 నుండి 2022-23 వరకూ రూ.12,008 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను విక్రయించారని ఏడీఆర్ తెలిపింది. వీటిలో బిజెపికి రూ.6,564 కోట్లు (సుమారు 55%) అందాయి. ఈ ఐదు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్‌కు అందిన విరాళాలు కేవలం రూ.1,135 కోట్లు (9.5%) మాత్రమే. అదే కాలంలో తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.1,096 కోట్ల విరాళం లభించింది. కాగా రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందిన సొమ్మును స్తంభింపజేయాలంటూ మాజీ అధికారి ఇఎఎస్ శర్మ ఎన్నికల కమిషన్‌ను కోరారు. వివరాలు అందజేయడానికి లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకూ ఎస్‌బీఐ గడువు కోరిన నేపథ్యంలో ఎన్నికల బాండ్ల ద్వారా పార్టీలు పొందిన విరాళాలను ఎన్నికల కమిషన్ కానీ లేదా సుప్రీంకోర్టు కానీ స్తంభింపజేయాలని పలువురు నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.

## కేరళలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒటిటి వేదిక

- దేశంలోనే తొలి ప్రభుత్వ 'ఒటిటి'గా 'సి స్పేస్'

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

ఇంటర్నెట్ ఆధారిత సేవల రంగంలోనూ కేరళ ప్రభుత్వం దూసుకుపోతోంది. ర్యాపిడి, ఓలా వంటి వాటికి ప్రత్యామ్నాయంగా 'కె - రైడ్', ముంబయిలో డబ్బా వాలాల తరహా సేవలకు ఇంటర్నెట్ జోడించి కుండబశ్రీ లబ్ధిదారుల ద్వారా 'లంచ్ బెల్' వంటి వినూత్న సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన అక్కడి ప్రభుత్వం తాజాగా వినోదరంగంలోనూ సరికొత్త రికార్డు నమోదు చేసింది. 'నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి ఒటిటి సంస్థలకు ప్రత్యామ్నాయంగా దేశంలోనే తొలిసారి ప్రభుత్వ ఆధ్వర్యంలో 'సి - స్పేస్' పేరిట ఒటిటి వేదికను ప్రారంభించింది. తిరువనంతపురంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యాక్రమంలో 'సిస్పేస్'ను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభించారు. దేశంలో తొలి ప్రభుత్వ రంగ ఒటిటి ఫ్లాట్‌ఫాం ఇదేనని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి సాజి చెరియన్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రైవేటు ఒటిటిల్లో ప్రసారమవుతున్న కంటెంట్‌ల్లో చాలా తేడాలున్నాయని, వాటి ప్రసారాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయని రాష్ట్ర ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ షాజి ఎన్ కరున్ అన్నారు. వాటికి ప్రతిస్పందనగా సిస్పేస్ ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ ఒటిటి యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్, ఐఒఎస్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అన్నారు. ఈ ఒటిటిలో రూ.75 ధరకే యూజర్లు కొత్త చిత్రాలు చూడొచ్చని, తక్కువ నిడివి ఉన్న కంటెంట్ ను సగం ధరకే వీక్షించే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. "పే ఫర్ వ్యూ" ఆధారంగా నిర్మాతలకు చెల్లింపులు చేస్తారని పేర్కొన్నారు. ఈ సిస్పేస్ వేదిక ద్వారా నూతన దర్శకులు తమ చిత్రాల కోసం 'క్రౌడ్ ఫండింగ్' చేసుకునే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. అయితే, ఒటిటి వేదికల్లో నిర్మాతలే నేరుగా చిత్రాలను విడుదల చేస్తే తమ ఆదాయాలు తగ్గుతాయని పలువురు ఎగ్జిబిటర్లు, పరిశ్రమ వ్యక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో థియేటర్లలో విడుదలైన సినిమాలను మాత్రమే సిస్పేస్ లో విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధారణ విద్యాశాఖ మంత్రి వి శివన్‌కుట్టీ, ఆహార, పౌర సరఫరాల మంత్రి జిఆర్ అనిల్, ఎమ్మెల్యే అంటోనీ రాజు, మేయర్ ఆర్య రాజేంద్రన్ కూడా పాల్గొన్నారు.

## వెస్ట్‌బ్యాంక్‌లో మరిన్ని యూదుల స్థావరాలు

**గాజాసిటీ:** ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో యూదుల ఆవాస కాలనీల ఏర్పాటుకు ఇజ్రాయిల్ పథక రచన చేసింది. పాలస్తీనా భూభాగంలో 3,500 ఇళ్లతో యూదులకు కొత్త సెటిల్మెంట్ కాలనీలు నిర్మించేందుకు పథకం రూపొందించామని ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ చెప్పారు. నెతన్యాహు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు వెస్ట్ బ్యాంక్‌లో వేలాది యూదు సెటిల్మెంట్ కాలనీలను అక్రమంగా నిర్మించింది

## బిజెపితో మైత్రికోసం ఆరాటం దేనికి?

- బాబు, పవన్‌ల ఢిల్లీ పర్యటన మతలబు ఏమిటి

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

బిజెపి నుంచి పిలుపు రాగానే వాయువేగంతో ఢిల్లీకి వెళ్లిన తెలుగుదేశం-జనసేన నేతలు ఆ పార్టీతో పొత్తును ఖరారు చేసుకున్నారు. అధికారికంగా ప్రకటించడమే తరువాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ద్రోహం చేసినా, పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయకపోయినా, విభజన చట్టంలోని హామీలను తుంగలో తొక్కినా బిజెపితో చెలిమికే ఈ రెండు పార్టీలు మొగ్గు చూపాయి.

**ఒక్కశాతం ఓట్లు కూడా లేని బిజెపి**

2019 ఎన్నికల్లో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీచేసిన బిజెపి 2,63,849 ఓట్లు పొందింది. అంటే పోలైన ఓట్లలో 0.84 శాతం మాత్రమే. 2014లో పొత్తులో భాగంగా నాలుగు ఎమ్మెల్యే సీట్లు గెలిచినా, 2019లో ఒక్క ఎమ్మెల్యే సీటును కూడా బిజెపికి దక్కలేదు.

**ఎందుకంత ఆరాటమన్నదే ప్రశ్న**

వైసిపి, టిడిపిలను కేసుల భయం వెంటాడుతోంది. అధికారం కోసం విలువలకు తిలోదకాలు ఇస్తున్న వైసిపి, టిడిపిలు రాష్ట్రంలో కత్తులు దూసుకుంటున్నా కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి చెరోక వైపు పల్లకి మోస్తున్నాయి. బిజెపి ముందు సాష్టాంగ పడిన పార్టీలు తెలుగు జాతి గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టడాన్ని చూసి పలువురు ఔరా! అని ముక్కున వేలేసుకుంటున్నారు. ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా వెంటనే జైల్లోకి వెళ్లేందుకు సిద్ధంగా కేసులు ఉండటం, వాటిని కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తుండటంతో ఇద్దరు నాయకులూ బిజెపి అడుగులకు మడుగులు వత్తాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల చంద్రబాబును జైలుకు పంపడంలో బిజెపి తనవంతు పాత్ర పోషించి ఆయన్ను కాళ్లబేరానికి తెచ్చుకున్న సంగతి తెలిసిందే.

**బిజెపి భజనే...**

రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తామని, కేంద్రం మెడలు వంచి మరీ విభజన హక్కులు సాధించుకొస్తామని చెప్పి, అత్యధిక ఎంపి సీట్లు గెలిచిన వైసిపి గడిచిన అయిదేళ్లు బిజెపికి సంపూర్ణ మద్దతు తెలిపింది. ఉభయసభలు కలుపుకుని పార్లమెంట్‌లో 30 మంది ఎంపిలు ఉన్నాసరే రాష్ట్రానికి సంబంధించిన ఒక్క హామీని గానీ, హక్కును గానీ సాధించలేకపోయింది. ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి బిజెపితో పొత్తుకోసం పాకులాడుతోంది. రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ స్థానాలకు గానూ ఇప్పటికే టిడిపి 94 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మిత్రపక్షం జనసేన 24 సీట్లలో తమ అభ్యర్థులను నిలబెడుతోంది. మిగిలిన సీట్లలో బిజెపితో పొత్తుపై చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ పొత్తు కుదిరితే బిజెపి నాలుగు నుంచి అయిదు పార్లమెంట్ స్థానాలు, ఏడు నుంచి 10 అసెంబ్లీ స్థానాల్లో తమ అభ్యర్థులను కూటమి తరపున నిలబెట్టే అవకాశం ఉంది.

**మీ కోసం**

ఫ్లాస్క్‌లో టీ మరకలు పోవాలంటే, మూడు వంతుల గోరువెచ్చని నీళ్లు, ఒక వంతు బేకింగ్ సోడా వేసి కడగాలి.

**జీవన సారథం**

కుటుంబం కోసం త్యాగం చేసే మహిళలు వెనకపడినట్లు కాదు. మనం ముందు నడవడం కోసం వారు వెనుక నడుస్తారు.



# నీటిని వృథా చేయొద్దు!

నీళ్ల ఉంటేనే మనకు జీవితం
నీళ్ల ఉంటేనే ప్రకృతికి అందం
నీళ్ల లేని భూమి లేదు
నీళ్ల లేకుండా గమనం లేదు
నీళ్లను కాపాడుకుంటేనే బ్రతుకుతాం
నీళ్లను వృధా చేస్తే తరుగుతాం
వృధా నీటిని మొక్కలకు మళ్లించాలి
పచ్చని ప్రకృతితో వర్షాన్ని ఆహ్వానించాలి
నీళ్ళ ద్వారానే మనిషికి ఆరోగ్యం
నీళ్ల ఉంటేనే అందరు సంతోషంగా ఉంటారు
నీళ్ల లేని జీవితం ఊహించలేము
నీళ్ల ద్వారానే పంటలు పండుతాయి
నీళ్ళు తాగితేనే జీవజాలం బతుకుతుంది
అన్నింటికీ ఆధారం నీళ్ల
మనిషి గుండె దరువు నీళ్ల

**- మూగ అక్షయ,**
**8వ తరగతి, మెదక్ జిల్లా.**

## తేడాలు గుర్తించండి

**పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో పది తేడాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి చూద్దాం.**

## నేను గీసినబొమ్మ

**- పైల మనోజ్,**
**5వ తరగతి**
**ఎంపిపిఎస్, గొంపవానిపాలెం**
**కె. కోటపాడు మండలం**
**అనకాపల్లి జిల్లా.**

**పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com**

# కళారంగంలో ప్రతిభామణులు

**గృహిణిగా ఇంటి బాధ్యతలను మోస్తూనే తమకు ఇష్టమైన కళలో రాణించవచ్చని నిరూపిస్తున్నారు ఈ మహిళలు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ రంగంలో విశేష ప్రతిభ చూపిస్తున్న వీరికి 'ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్' సంస్థ కొండంత చేయూత నిస్తోంది. ఆ ప్రోద్బలంతో ఎన్నో ప్రశంసలు, అవార్డులు, రివార్డులు వారి సొంతమయ్యాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారి గురించి తెలుసుకుందాం!**

విజయవాడకు చెందిన అరసవల్లి సంధ్యారాణి, ముత్యాల లక్ష్మీ సుధారాణి, లలితా సౌజన్య, మేడా రజని, స్వాతి పూర్ణిమ సాధారణ మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ రంగంలో రాణించడం వెనుక వారి కృషి, పట్టుదల ఎంతో ఉంది.

### సంధ్యారాణి..

అజిత్ సింగ్ నగర్ ఇందిరా నాయక్ కాలనీలో ఉంటున్న సంధ్యారాణి భర్త అరసవల్లి గిరిధర్, ప్రముఖ ఆర్టిస్ట్ అండ్ గ్రాఫిక్ డిజైనర్. భర్త ఇచ్చిన ప్రోత్సాహంతో సంధ్యారాణి కూడా తనలో దాగున్న కళను తీర్చిదిద్దుకున్నారు. స్వల్ప కాలంలోనే పెన్సిల్ షేడింగ్, వాటర్ కలర్స్, ఆక్రలిక్ కలర్స్ పెయింటింగ్స్ చేయటంలో మంచి ప్రావీణ్యం సంపాదించారు. అవకాశం ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత శిక్షణనిస్తూ వారిని చిత్రలేఖనం పోటీలకు సంసిద్ధం చేస్తుంటారు. రాష్ట్ర టెక్నికల్ డిపార్ట్మెంట్ నిర్వహించే డ్రాయింగ్ లోయర్ అండ్ హయ్యర్ పరీక్షల్లో ఉత్తీర్ణురాలై, టిటిసి కోర్సుని కూడా పూర్తిచేశారు. వివిధ సంస్థలు నిర్వహించిన చిత్రకళా వర్కుషాపులు, చిత్రకళా ప్రదర్శనల్లో పాల్గొని తన ప్రతిభను చాటుతున్నారు. తరుణీ తరంగాలు, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం మహిళా విభాగం, స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి బాలోత్సవం వంటి సంస్థల కార్యక్రమాల్లో భాగమవుతున్నారు.

### ముత్యాల లక్ష్మీ సుధారాణి

పటమట వాసి అయిన ముత్యాల లక్ష్మీ సుధారాణికి చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయడమంటే చాలా ఇష్టం. చదువుకునే రోజుల్లో నోట్ పుస్తకాల నిండా పత్రికల్లో వచ్చే కార్టూన్ బొమ్మలు, దిన పత్రికల లోగోలు నింపేసేవారు. చిన్న వయసులోనే వివాహం జరగటంతో తన బాల్యపు ఆసక్తిని పక్కన పెట్టేశారు. కుటుంబ బాధ్యతల నుంచి కాస్తంత తీరిక చేసుకుని ఆర్టిస్ట్ అనుమకొండ సునీల్ కుమార్ దగ్గర శిష్యరికం చేశారు. భర్త రామకృష్ణ ప్రోత్సాహం కూడా తోడై చిరకాలంలోనే డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులో లోయర్ అండ్ హయ్యర్ గ్రేడ్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

2016లో సునీల్ కుమార్ 'ఆర్ట్మేట్ ది స్కూల్ ఆఫ్ ఆర్టిస్ట్స్'లో విద్యార్థిగా చేరి ఇప్పుడు అదే స్కూల్లో చిన్నారులకు శిక్షణ ఇస్తున్నారు. పెన్సిల్ షేడింగ్, వాటర్/ పోస్టర్/ ఆక్రలిక్/ ఆయిల్ పెయింటింగ్, పాట్ పెయింటింగ్, స్పాట్ పెయింటింగ్, క్లే మౌల్డింగ్, గ్లాస్ పెయింటింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ లతో పాటు క్రియేటివ్‌గా కాఫీ పెయింటింగ్ చేస్తూ కళా ప్రియులను అలరింపచేస్తున్నారు. బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్లో పార్ట్ టైం ఆర్ట్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సామాజిక అంశాలపై చైతన్యవంతమైన చిత్రాలు గీయడం సుధారాణి ప్రత్యేకత. ఆర్కిటెక్చర్ విద్యార్థులకు స్పాట్ పెయింటింగ్స్ చేయించటం కోసం నిర్వహించే ఫీల్డ్ ట్రిప్‌లలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

### లలితా సౌజన్య

కృష్ణలంకకు చెందిన లలితా సౌజన్య బాల్యంలో తండ్రిని కోల్పోయారు. అమ్మే అన్నీ తానై పెంచింది. కూతురు అభిరుచులను ప్రోత్సాహిస్తూ ఉన్నతంగా నిలబెట్టింది. బాల్యం నుంచి ఒంటబట్టిన చిత్రకళను ఉన్నత విద్య అభ్యసిస్తున్నా కొనసాగించారు సౌజన్య. రాష్ట్ర ప్రభుత్వ టెక్నికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షల్లో ప్రథమ స్థానంలో పాసై 45 రోజుల పాటు టీచర్ ట్రైనింగ్ కోర్సు కూడా పూర్తి చేశారు. ఇండియన్ రైల్వే డిపార్ట్మెంట్‌లో లాబీ సూపర్వైజర్‌గా కొంత కాలం విధులను నిర్వర్తించి అధికారుల మన్ననలు పొందారు. ఆర్ట్ కాంటెస్ట్‌లు, ఈవెంట్లు ఎక్కడ జరిగినా చురుకుగా పాల్గొంటారు. భవిష్యత్తులో తన చిత్రించిన చిత్రాలతో సోలో ఎగ్జిబిషన్ నిర్వహించాలనే ఆలోచనతో ఉన్నారు.

### స్వాతి పూర్ణిమ

పోరంకికి చెందిన స్వాతి పూర్ణిమకి బాల్యం నుంచి చిత్రకళపై మక్కువ ఎక్కువ. వివాహం తరువాత తన కుమారుడికి ఆ కళ నేర్పించాలన్న ఆలోచనతో ఆర్ట్ స్కూల్‌కి వెళ్లారు. ఆ క్రమంలో అక్కడే తన కళా నైపుణ్యాన్ని మెరుగుపర్చుకున్నారు. గోరా సైన్స్ సెంటర్, తరుణీ తరంగాలు నిర్వహించిన పలు డ్రాయింగ్ పోటీల్లో పాల్గొని బహుమతులు పొందారు. జాషువా జయంతోత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటున్నారు. పెన్సిల్ షేడింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, ఆక్రలిక్ పెయింటింగ్‌లతో పాటు బెస్ట్ ఫ్రం ది వేస్ట్ వర్క్స్ చేయటంలో మంచి నేర్పరి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మార్చి 10వ తేదీన బాలోత్సవ్ భవన్‌లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, బెస్ట్ ఫ్రం ది వేస్ట్, పేపర్ క్విల్లింగ్‌ల ఎగ్జిబిషన్ జరుగుతుంది. ఇందులో పాల్గొంటున్న ఈ ప్రతిభావనులు ముమ్ముందు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుందాం.

### మేడా రజని

అయ్యప్ప నగర్‌కు చెందిన మేడా రజనికి బాల్యం నుంచి కాగితాలతో అందమైన కళాకృతులు చేయడం హాబీ. 'పేపరు క్విల్లింగ్ ఆర్ట్' పేరుతో ఆమె తయారు చేసిన కళారూపాలు విశేష ప్రజాదరణ పొందాయి. కళను విస్తరిస్తూ తనతో పాటు మరికొంతమంది మహిళలకు ఉపాధిని కూడా చూపిస్తున్నారు. 'సింధు డిజైన్స్' పేరుతో కుటీర పరిశ్రమ స్థాపించి శుభకార్యాలకు పేపర్ బ్యాగులు, కాగితపు పూలతో చేసిన ఫ్లవర్ వాజ్‌లు, బొకేలు, పూల జడలు, పేపర్ క్విల్లింగ్ ఆర్ట్స్‌తో చేసిన ఫొటో ఫ్రేములు, మైనంతో చేసిన కొవ్వొత్తులు అందిస్తున్నారు. ఇలా ఎందరికో ఉపాధి చూపిస్తున్న రజని కళారంగంలో విశేష కృషికి ఎన్నో అవార్డులు, రివార్డులు లభించాయి.

# స్పిన్నర్ల దెబ్బకు ఇంగ్లండ్ కుదేల్

- **కుల్దీప్‌కు ఐదు, అశ్విన్‌కు నాలుగు**
- **జైస్వాల్, రోహిత్ అర్ధసెంచరీలు**
- **ఇంగ్లండ్ 218/10, భారత్ 135/1**

కుల్దీప్ (5/72)

**ధర్మశాల:** ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో భారత స్పిన్నర్లు ఇంగ్లండ్‌ను కట్టడి చేశారు. కుల్దీప్, అశ్విన్‌కి తోడు జడేజా రాణించడంతో ఇంగ్లండ్ 218పరుగులకే కుప్పకూలింది. కుల్దీప్ యాదవ్(5/72)కి రవిచంద్రన్ అశ్విన్(4/51) సమిష్టిగా రాణించారు. ఇంగ్లండ్.. సహజసిద్ధమైన (బజ్‌బాల్) ఆటకు విరుద్ధంగా ఆడింది. ధాటిగా ఆడే జాక్ క్రాలే(79), బెన్ డకెట్(58)లు తొలి వికెట్‌కు 17 ఓవర్లలో 64 పరుగులు జోడించారు. ఇదే ఓవర్లో ఆఖరి బంతికి బెన్ డకెట్‌ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయడంతో ఇంగ్లండ్ జట్టు వికెట్ల పతనం మొదలైంది. కుల్దీప్ బౌలింగ్‌లోనే ఒలీ పోప్(11)ను ధృవ్ జురెల్ స్టంపౌట్ చేశాడు. లంచ్‌లోపు ఆ జట్టు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయింది. లంచ్ తర్వాత సెంచరీ దిశగా సాగుతున్న జాక్ క్రాలేను కుల్దీప్ బౌల్డ్ చేశాడు. జో రూట్(26), వందో టెస్టు ఆడుతున్న బెయిర్ స్టో(29, 2ఫోర్లు, 2సిక్సర్లు) నాలుగో వికెట్‌కు 38 పరుగులు జోడించారు. బెయిర్ స్టోను కూడా కుల్దీప్ పెవిలియన్‌కు చేర్చాడు. దీంతో ఇంగ్లండ్ 43 ఓవర్లకు 3వికెట్లు కోల్పోయి 175పరుగులతో పటిష్టంగా ఉంది. ఆ తర్వాత కేవలం 6 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 183-8గా నిలిచింది. కుల్దీప్ టాపార్డర్, మిడిలార్డర్ నేలకూల్చగా.. అశ్విన్ టెయిలెండర్ల పనిపట్టాడు. చివర్లో ఇంగ్లండ్ వికెట్ కీపర్ బెన్ ఫోక్స్(24) రాణించడంతో ఆ జట్టు 200 మార్కు దాటింది. టీ విరామానికి ఇంగ్లండ్ 57.4 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇండియా ఓపెనర్లు జైస్వాల్-రోహిత్ ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. పేసర్లు ఆండర్సన్, మార్క్ వుడ్‌తోపాటు స్పిన్నర్ షోయబ్ బషీర్ వేసిన బంతులను ఎడాపెడా కొడుతూ స్కోర్‌బోర్డును పరుగెత్తించారు. బషీర్ వేసిన 10వ ఓవర్లో జైస్వాల్ మూడు సిక్సర్లు బాదగా.. రోహిత్ వీలుచిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ దాటించాడు. బషీర్ వేసిన 15వ ఓవర్లోనే మూడో బంతికి ఫోర్ కొట్టి జైస్వాల్.. టెస్టులలో వినోద్ కాంబ్లీ(14 ఇన్నింగ్స్) తర్వాత అత్యంత వేగంగా (16 ఇన్నింగ్స్‌లలో) వెయ్యి పరుగులు పూర్తిచేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. బషీర్ వేసిన 21వ ఓవర్లో రెండో బంతికి ఫోర్ కొట్టి అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్న జైస్వాల్.. నాలుగో బంతికి స్టంపౌట్ అయ్యాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు సెంచరీ (104) భాగస్వామ్యం నెలకొల్పారు. మరి కొద్దిసేపటికే రోహిత్ కూడా అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసేటప్పటికి రోహిత్‌తో పాటు శుభ్‌మన్ గిల్ (26నాటౌట్ 2ఫోర్లు, 2సిక్సర్లు) క్రీజులో ఉన్నాడు. భారత్ ఇంకా 83 పరుగులు వెనుకబడి ఉంది.

**స్కోర్‌బోర్డు...**

**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్:** క్రాలే (బి)కుల్దీప్ 79, డక్కెట్ (సి)శుభ్‌మన్ (బి)కుల్దీప్ 27, పోప్ (స్టంప్)జురెల్ (బి)కుల్దీప్ 11, రూట్ (ఎల్‌బి)జడేజా 26, బెయిర్‌స్టో (సి)జురెల్ (బి)కుల్దీప్ 29, స్టోక్స్ (ఎల్‌బి)కుల్దీప్ 0, ఫోక్స్ (బి)అశ్విన్ 24, హార్ట్లీ (సి)పడిక్కల్ (బి)అశ్విన్ 6, మార్క్ వుడ్ (సి)రోహిత్ (బి)అశ్విన్ 0, బషీర్ (నాటౌట్) 11, ఆండర్సన్ (సి)పడిక్కల్ (బి)అశ్విన్ 0, అదనం 5. (57.4ఓవర్లలో ఆలౌట్) 218పరుగులు. **వికెట్ల పతనం:** 1/64, 2/100, 3/137, 4/175, 5/175, 6/175, 7/183, 8/183, 9/218, 10/218 **బౌలింగ్:** 13-2-51-0, సిరాజ్ 8-1-24-0, అశ్విన్ 11.4-1-51-4, కుల్దీప్ 15-1-72-5, జడేజా 10-2-17-1.

### జైస్వాల్ ఖాతాలో మరో రికార్డు..

టెస్టుల్లో యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఓ రికార్డును నెలకొల్పాడు. ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత రెండో బ్యాటర్‌గా జైస్వాల్ నిలిచాడు. ఇంగ్లండ్‌పై ఇప్పటికే 655 పరుగులు చేసిన జైస్వాల్.. ఐదో టెస్ట్‌లోనూ అర్ధసెంచరీతో మెరిసాడు. దీంతో విరాట్ కోహ్లి పేరిట ఉన్న (655పరుగులు) రికార్డును బ్రేక్ చేశాడు. 2016లో స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కోహ్లి 655 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లో జైస్వాల్ (712)తో 2వ స్థానంలో ఉన్నాడు. ఇక సునీల్ గవాస్కర్ వెస్టిండీస్‌పై రెండుసార్లు (774పరుగులు, 1971.. 732 పరుగులు.. 1979) అగ్రస్థానంలో ఉన్నాడు.

## క్వార్టర్స్‌కు సింధు

**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో పివి సింధు రాణిస్తోంది. గురువారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో సింధు బివెన్ జంగ్(అమెరికా)పై మూడుసెట్ల హోరాహోరా పోరులో నెగ్గింది. తొలి సెట్‌ను చేజార్చుకున్న సింధు.. ఆ తర్వాత రెండు సెట్లలో పుంజుకొని మ్యాచ్‌ను ముగించింది. హోరాహోరీగా సాగిన ప్రి క్వార్టర్‌పోటీలో సింధు 13-21, 21-10, 21-14తేడాతో బివెన్ జంగ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్ సుమారు 55నిమిషాలసేపు సాగింది. పురుషుల సింగిల్స్‌లోనూ కిదాంబి శ్రీకాంత్, లక్ష్యసేన్ ప్రి క్వార్టర్స్‌కు చేరగా.. హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ తొలిరౌండ్‌లోనే ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ 21-18, 21-13తో జపాన్‌కు చెందిన యుకీ ఫుకుషిమా-సయాకా హిటోరాను ఓడించి క్వార్టర్స్‌కు చేరారు.

## సుమిత్‌కు జాక్‌పాట్

### నాదల్ నిష్క్రమణతో ఇండియన్ వెల్స్ మెయిన్ డ్రాలోకి

**న్యూయార్క్:** భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నాగల్‌కు జాక్‌పాట్ తగిలింది. ఇండియన్ వెల్స్ టోర్నమెంట్ అర్హత రౌండ్ తుదిపోరులో ఓడిన సుమిత్.. టాప్‌సీడ్ రఫెల్ నాదల్ టోర్నీ నుంచి నిష్క్రమించడంతో ప్రధాన టోర్నీకి ఎంపికయ్యాడు. నాదల్ ఈ టోర్నీలో ఆడేందుకు సిద్ధమైనప్పటికీ.. పూర్తిస్థాయిలో ఫిట్‌నెట్ సాధించక పోవడంతో తొలి మ్యాచ్‌కుముందు టోర్నీనుంచి వైదొలుగుతున్నట్లు నిర్వాహకులకు తెలిపాడు. నాదల్ టోర్నీనుంచి నిష్క్రమించడం తమకు నిరాశ కలిగించిందని డైరెక్టర్ టామీ హాస్ తెలిపాడు. ఏటిపి ర్యాంకింగ్స్‌లో నాదల్ 101వ స్థానంలో ఉండగా.. శుక్రవారం జరిగే తొలిరౌండ్ పోటీలో సుమిత్ కెనడాకు చెందిన ఎం. రోనిక్‌తో తలపడనున్నాడు.

MINISTRY OF SOCIAL JUSTICE & EMPOWERMENT GOVERNMENT OF INDIA
ALIMCO

" సమాజంలోని ప్రతి వ్యక్తి జీవితాన్ని సులభతరం చేసేందుకు మా ప్రభుత్వం దృఢంగాకృషి చేస్తోంది. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, గిరిజనులు లేదా సమాజంలోని అణగారిన వర్గాలు కావచ్చు, 140 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలకు సేవ చేయడం మరియు పరిరక్షించడం మా అత్యంత ప్రాధాన్యత. "

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

రాష్ట్రీయ వయోశ్రీ యోజన & ఏడిఐపి పథకం ద్వారా సాధికారత

ఆర్‌వివి & ఏడిఐపి పథకం కింద సీనియర్ సిటిజన్లు మరియు దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ

బిపీఎల్ వర్గం లేదా నెలవారీ ఆదాయం 15000/- కంటే ఎక్కువ లేని సీనియర్ సిటిజన్లకు

శిబిరంలో కొత్త లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది

మొత్తం ఖర్చును భారత ప్రభుత్వం భరిస్తుంది

| తేదీ | ప్రదేశం | సమయం |
|---|---|---|
| 08.03.2024 | శ్రీ రామ్ రంగమంచ్, కోట | ఉ.11:00 గం.లు |
| 09.03.2024 | డివైన్ పబ్లిక్ స్కూల్, మారుతీ నగర్ ఖైరాబాద్, జిల్లా కోట | |
| 10.03.2024 | కాశీపురి హిందూ ధర్మశాల గ్రౌండ్, సంగోడ్, జిల్లా కోట | |
| 11.03.2024 | కృషి ఉపజ్ మండి, కేశవ్‌పురై పటాన్, జిల్లా బుండి | ఉ.10:00 గం.లు |
| | పురాణి కృషి ఉపజ్ మండి, బుండి | మ.12:00 గం.లు |

ముఖ్యమైన అతిథుల సమక్షంలో

శ్రీ ఓం బిర్లా
గౌరవ స్పీకర్, లోక్ సభ

సీనియర్ సిటిజన్ల జీవితాలను మార్చడం

గుర్తించిన 5700 మంది లబ్ధిదారులకు శిబిరంలో సహాయ పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు

రాష్ట్రీయ వయోశ్రీ యోజన మరియు ఏడిఐపి పథకం కింద 20476 పరికరాల పంపిణీ

cbc 38101/13/0074/2324

సీనియర్ సిటిజన్ల కోసం టాల్ ఫ్రీ నేషనల్ హెల్ప్‌లైన్ 14567

మరింత తెలుసుకోవడానికి, https://socialjustice.gov.in/కు లాగిన్ చేయండి

సోషల్ మీడియాలో అనుసరించండి / సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68